Regd N. H.45 Estd: 1925
GOLKONDA PATRIKA: HYDERABAD
సంపుటి: 8 సంచిక: 213
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: శనివారం
10—9—1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ;

అన్ని నొప్పులకు
అమృతాంజనము
60 సంవత్సరముల సేవచే పేరొందినది!
అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

కాంగ్రెస్‌వాదులు ప్రతిపక్షాలపట్ల ఔదార్యంతో బాధ్యతతో మెలగాలి

ప్రజలతో సన్నిహితత్వం పెంపొందించు కోవాలని శ్రీకృష్ణమీనన్ సలహా

బొంబాయి, సెప్టెంబరు 9

"ప్రతి పక్షాలు ఎంత ఇబ్బందికరంగా ప్రవర్తిస్తున్నప్పటికీ వాటి పట్ల కాంగ్రెస్ వాదులు ఔదార్యాన్ని చూపాలని కోరుతున్నాను. ఎంత వైరుధ్యం ఉన్నా కాంగ్రెస్‌కు ప్రతి పక్షాలపట్ల కొంత బాధ్యత ఉంది. రాజకీయ నైపుణ్యంలో ఎవరూ నిష్ణాతులు కాలేరు. ప్రతిపక్షంలేనిదే ఏ పార్టీగాని అభివృద్ధి చెందదు" అని భారత ప్రత్యేక రాయబారి శ్రీ వి. కె. కృష్ణమీనన్ యీ సాయింత్రం పీపుల్స్ హాల్‌లో బొంబాయి పి-సి-సి వారేర్పాటు చేసిన సన్మాన సభలో మాట్లాడుతూ అన్నారు.

"ఇదివరకువలెనే కాంగ్రెస్ యీ నాడుకూడా జాతీయోద్యమ పక్షంగా నడవాలి. 1947 ఆగస్టు 15న మనకు స్వాతంత్ర్యం లభించిందంటే అధికార పదవులకు అవకాశం లభించినన్నమాట అంతే- అసలు స్వాతంత్ర్య ఫలితాలు అనుభవించాలంటే ఇంకా ఆగాల్సిఉంటుంది" అని శ్రీకృష్ణమీనన్ పేర్కొన్నారు. ఇంకా కాంగ్రెస్ సజీవమైన రాజకీయ పక్షంగా నిలువడం అత్యవసరంటూ ఆయన ప్రపంచ గౌరవాన్ని చూరగొన్న ఒక ప్రధాన నాయకుడు దానికి ముఖ్యభూమికగా ఉన్నాడనీ కత కొనియాడుతూ భారత దేశం ప్రపంచంలో అపూర్వ గౌరవాన్ని పొందుతున్నదనీ మీనన్ తెలిపారు.

ప్రభుత్వం వెనుక ఒక రాజకీయ పక్షం అవసరం. అదిలేనిది ప్రభుత్వానికి స్థిరత్వంఉండదు- అయినా కాంగ్రెస్ ప్రభుత్వదైనందున వ్యవహారాల్లో జోక్యం తీసుకోరాదు. ప్రజల్లో కాంగ్రెస్ పనిచేయాలి. ఒకప్పుడదక్షత. అయినా ఎం-పీలు ప్రజల్లో సంబంధాలేర్పరచుకొని ప్రజలను లాలించాల్సి ఉంటుంది అన్‌మీనన్ హితవు గరిపారు.

ఇండియా అంతర్జాతీయ విధానంలోని శాంతి ప్రాధాన్యాన్ని శ్రీ కృష్ణ మీనన్ వివరించారు.

పౌర సన్మానసభలో

ఈసాయంత్రం బొంబాయి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన పౌర సన్మానసభలో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణమీనన్ గోవా స్వాతంత్ర్య సమరంలో మనం గోవాకులతోపాటు నిలుస్తాము కాని అహింసాసత్య పథాలను విడవమనీ గోవావల మన విధానం అహింసాయుతము, సహాయ నిరాకరణ పూరితమనీ ఉద్ఘాటించారు.

సహాయ నిరాకరణవిధానం పోరుబాటలో రాయబారసంబంధాలు త్రెంచుకోడంవల్లవ్యక్తకారులకనీ గాంధీజీ వారసత్వమైన అహింసా విధానంవున ప్రత్యేకహక్కుగనీ ఇందువల్ల వేరుగా ప్రపంచప్రజల మన్ననల్ని చూరగొంటున్నామనీ ఆయన తెలిపారు. దేశంలో మనంసమైక్యతతో టీం వర్కులో పనిచేయకపోతే ప్రపంచాన్ని కాపాడజాలమని అయనహెచ్చరించారు. పార్లమెంటరీ వ్యవస్థలోకూడా ఈ టీం వర్కు అవసరమని ఆయనఅన్నారు. దేశంలో ప్రతిబింబానికి ప్రతిబింబంగా నిలవగలబొంబాయినగరాన్ని ఆయన అభినందించారు.

మేయర్ శ్రీ ఎస్. పి. ముత్పాల శ్రీ మీనన్‌కు ఆహ్వానించి ఆయనరాజనిజ్ఞతనువివరిస్తూ ప్రసంగించారు.

[యు- పి- ఐ)

వరదబాధితులకు అమెరికా సహాయం

రాయబారి మెర్మన్ కూపర్ వెల్లడి

కలకత్తా, సెప్టెంబరు 9

భారతదేశంలో వరద బాధిత ప్రజలకు అమెరికా ప్రభుత్వం సహాయంచేయ నిశ్చయించినట్లు రాయబారి మెర్మన్ కూపర్ నేడిక్కడ వెల్లడించారు.

ఢిల్లీనుండి నేడు ఇక్కడికి వచ్చిన న్యూస్ కూపర్ విలేఖరులతో మాట్లాడుతూ వరదప్రాంతాలవారి సహాయార్థం అమెరికాప్రభుత్వం ఎంతమొత్తం పంపవున్నదో సహాయం విహారంలో అందగలదో తానప్పుడే చెప్పజాలనన్నాడు.

(యు- పి- ఐ)

భీమునిపల్లి ప్రాజెక్టు భూములు

శిస్తు కన్సెషన్లుగూర్చి ప్రకటన

హైదరాబాద్, సెప్టెం 9

భీమునిపల్లి ప్రాజెక్టుకింద భూముల పై శిస్తు కన్సెషన్లను నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

మొదటి ఏడాదిశిస్తు మెట్టభూముల శిస్తు రేటులోను, రెండో ఏడాది మాగాణిశిస్తులో సగం రేటులోను, మూడో ఏడాది పూర్తిమాగాణిశిస్తు రేటులోను ఉంటుంది.

తన ఆధీనంలోని భూమిలో మూడోవంతు మొదటి ఏడాది ఆఖరుకు, నాల్గింట మూడు వంతులు రెండో ఏడాది ఆఖరుకు, పూర్తిగా మూడో ఏడాదికి రైతు అభివృద్ధికి తెస్తేనే యీ కన్సెషన్లు అమలు జరుగుతాయి.

(యు-పి-ఐ-)

దేశానికి సాయపడి, మీరూ సాయం పొందండి

రాష్ట్రంలోగాని దేశంలో ఇతరత్రాగాని వరదలు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు వగైరా వైపరీత్యాలకు నష్టపడిన వారికి అత్యవసర సహాయంకోరి కేంద్రానైన అధికార నిధి యగు

ముఖ్య మంత్రి (హైదరాబాద్) జాతీయ సహాయతా నిధికి

క్రమంగా ఉదారంగా విరాళాలివ్వండి.

రాష్ట్రంలోని హైదరాబాద్ స్టేట్ బ్యాంకు అన్ని శాఖలందు, సహాయతా నిధి కమిటీయొక్క అధికార ప్రతినిధుల ద్వారా విరాళాలు స్వీకరింపబడగలవు. చెక్కులు మొదలైనవి క్రాస్ చేయబడి "ముఖ్యమంత్రి జాతీయ సహాయతా నిధి (హైదరాబాద్)" కు ధనం ఇవ్వబడేట్లుగా

కార్యదర్శి,
ముఖ్య మంత్రి జాతీయ సహాయతా నిధి కమిటీ,
జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ, హైదరాబాద్.

ప్లానింగ్ కమీషన్ కార్మిక కమిటీ

వివిధ పక్షాలకు చెందిన 20 మందితో ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెం 9

ద్వితీయ ప్రణాళికలో కార్మిక విధానాలకు సంబంధించి సలహాలిచ్చేందుకు ప్లానింగ్ కమీషన్ 20 మందితోకూడా కార్మిక కమిటీని ఏర్పాటు చేసింది. అక్టోబరు ఆఖరులోగా కార్మిక విధానం స్థిరీకరించేందుకు ఈ కమిటీ సమావేశాలు త్వరలో ప్రారంభమౌతాయి.

కార్మిక కమిటీలో ఉన్నవారు:

శ్రీ) సంజీవరెడ్డి సంజా (అధ్యక్షుడు), బి- ఎన్- జాదార్ (కార్యదర్శి), నవల్ హెచ్- కాకా, పీ-జి-జె- జెబెనిస్ (పరిశ్రమల్లోయం జె-జి-కె- చైన్), జి- సోమాని, మహాదేవ్ సింగ్, హెచ్-సి-మజుంట్ బి-బి-గిరి, జి-డి-అంబేకర్, ఎస్-ఆర్ వాస్వాడా, ఆర్-ఎ. ఖేడ్గికర్, ఎస్.వి జాంగే, కృష్ణకాంతిఘోష్ (శ్రమశక్తి సంయుక్తైన దత్రపత్రి), ఆశోక మెహతా, ఎం- కె- గోపాలన్, ఆర్. వెంకట్రామన్, జి-ఎల్- బజాజ్, కె-సి-త్రిపాఠీ, చందూలాల్ పరీఖ్, ఇ-కె-ఆర్-మీనన్. (యు-పి-ఐ-)

కేంద్ర పరిశ్రమల మంత్రికి రాష్ట్ర ఎం.పీల అభ్యర్థన

కొత్తగూడెంవద్ద ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాల్సిందిగా మెమోరాండం

న్యూఢిల్లీ, సెప్టెం 9

ఖమ్మంజిల్లా కొత్తగూడెంవద్ద ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు నిర్ణయించవలసిందిగా కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ కె-సి రెడ్డిని కలిసి హైదరాబాద్ పార్లమెంటు సభ్యులు మొన్నబుధవారంనాడు అభ్యర్థించారు. వీరి విషయంలో రాష్ట్ర ఎం-పీలు, 50 మంది ఎం-ఎల్-పీలు సంతకాలుంచిన ఒక మెమోరాండాన్ని కూడా కేంద్రపరిశ్రమల మంత్రికి అందజేశారు.

ఫెర్టిలైజర్‌ల ఉత్పత్తికి ముఖ్యంగా అవసరమైన అధిక భాస్వరితశిలలక్కువ ప్రదేశంలోగల కొత్తగూడెంలో కావలసినంతశిలలభిస్తుందనీ ఇంకాకొన్నికనులలో పనిప్రారంభిస్తే యీ పోగ్గు చవుకగానే లభిస్తుందనీ కొత్తగూడెంలో ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ పెడితే యీపోగ్గులబాధ కరంగానే వినియోగించుకోవచ్చుననీ కేంద్ర పరిశ్రమల మంత్రికి అందజేసిన మెమోరాండంలో పేర్కొనబడింది.

ఈవిషయంలో భారతప్రభుత్వము నిర్ణయాలు చేసిన అవసరంగా బొగ్గు ఉత్పత్తి రేటు అనగా రూ. 13న మించకుండా తండలిగినప్పటికి రు. 20 గా లెక్కచేసినదనీ హైదరాబాద్ ప్రభుత్వం విద్యుచ్ఛక్తిని యూనిట్ 6.8పైసలకు ఇస్తుండగా యూనిట్ 8.9 పైసలుగా లెక్కించడం జరిగిందనీ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీపెట్టితే 5 పైసలకుమాత్రమే విద్యుచ్ఛక్తి నవ్వయితే రాష్ట్రప్రభుత్వం సంసిద్ధమేనని పార్లమెంటులోని హైదరాబాద్ సభ్యులు కేంద్ర మంత్రికి వివరించారు.

అంతిమ నిర్ణయం తీసుకోకముందు అన్ని విషయాలూ క్షుణ్ణంగా ఆలోచిస్తామంటూ శ్రీ కె-సి రెడ్డి దక్షిణ రాష్ట్రాలుజిల్లా (ఖమ్మం)లో లిగ్నైట్ గనులున్నట్లు తెలిసినందున ఒక వేళ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ అక్కడ పెట్టేట్లయితే కొత్తగూడెంగాని, విజయవాడగాని కొన్నాళ్ళు ఆగవలసి వస్తుందనిసూచించారు. దానిపై హైదరాబాద్ ఎం-పీలు ఖమ్మం జిల్లాలో లిగ్నైట్‌నుగూర్చి పరిశోధనలు జరిపి గనులు త్వరిత పని ప్రారంభించేందుకు మరో ఆరేడు సంవత్సరాల సమయం కావాలనీ యీలోగా అన్ని వస్తువులు సిద్ధంగాఉన్న కొత్తగూడెంవద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు నమంజసమనీ సమాధాన మిచ్చారు.

హైదరాబాద్ ఎం-పీల రాయబారవర్గం కేంద్రపరిశ్రమలమంత్రితో మాట్లాడుతున్నప్పుడు హైదరాబాద్ ముఖ్యమంత్రి డా॥ రాజకృష్ణ రావు గారు కూడా కొంతసేపటికివచ్చి వారితో కలిసి మాట్లాడారు- (యు-పి-ఐ)

షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం

హైదరాబాద్, సెప్టెం 9

షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ల చట్టం, నౌకరు సెలవునాలచట్టం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలములో రాష్ట్రంలోని సుమారు 45 నగరాలకు వర్తింపజేయ బడగలదు. ప్రస్తుతం యీచట్టాలు రాష్ట్రంలోగల 240 నగరాల్లోను 35 నగరాలందు మాత్రమే అమల్లో ఉన్నాయి.

రాష్ట్రంలో మద్యనిషేధం

నష్టాన్ని గుర్తించి కూడా అమలునకు తలంపు

హైదరాబాద్, సెప్టెం 9

రాష్ట్రంలో మద్య నిషేధం అమలు జరిపితే వచ్చే నష్టాన్ని గుర్తించికూడా ప్రభుత్వం మద్యనిషేధం అమలుపరచడానికై ప్రయత్నిస్తున్నదని అసెంబ్లీప్రశ్నోత్తరాల సమయంలో రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పల్లెర్ల హనుమంతరావు గారు తెలిపారు.

అసలు ఎప్పటినుండి మద్య నిషేధం అమలు జరుపబడేది ఇంకా నిర్ణయించ బడలేదని కూడా ఆయన అన్నారు.

హిందూ మిత్రునికై ముస్లిం రక్తదానం

జబల్‌పూర్, సెప్టెం 9

ఒక ముస్లిం రైల్వే ఉద్యోగి తన హిందూ మిత్రుని జీవితాన్ని కాపాడుటకు తన రక్తాన్ని ఇచ్చాడు- ఒకరైల్వే ఇంజనుకు తుభంచేస్తుండగా దుర్గాచరణ్ అను రైల్వే ఉద్యోగికి అలమైన గాయాలు తగిలినవి- ఇతను ఆస్పత్రిలో చేర్చబడినతర్వాత రక్తం ఎక్కించవలసిన అవసరంకలదని డాక్టర్లు తెలిపారు. ఇతని మిత్రుడగు షేక్ అబ్దుల్‌గఫూర్ వెంటనే ముందువచ్చి తోటి ఉద్యోగిఅగు ఇతని ఆస్పత్రకుగాను తనరక్తాన్ని ఇచ్చాడు.

బాలుని శపథం

అహ్మదాబాద్, సెప్టెం 9

"భగవంతుడు దర్శనమిచ్చేవరకు" అన్న పొన్నాడుల్ని ముట్టనని ఇక్కడొక 14 సంవత్సరాల వయస్సుగల బాలుడు శపథం చేశాడు-

అహ్మదాబాద్ పక్కగ్రామాలందోలకు చెందిన చోటాలాల్ పటేల్ అనే ఈ బాలుడు గత శుక్రవారం నుండీ ఆహారాన్ని గైకొనడంలేదు-

అధిక వర్షాలవల్ల దెబ్బతిన్నవారికి సహాయతా కృషి

అసెంబ్లీలో ముఖ్య మంత్రి వివరణ: మేయర్ల అధికారాలనుగూర్చి చర్చ

హైదరాబాద్, సెప్టెం 9

రాష్ట్రంలో అధికవర్షాలవల్ల వివిధ ప్రాంతాల్లో నష్టపడ్డవారి సహాయాన్ని గూర్చి శ్రీఆర్. పి. దేశముఖ్ (యు.డి.పి), చాట్ల గ్రామంలో పోలీసు దౌర్జన్యాలనుగూర్చి శ్రీ ఎ.ఎల్.ఎన్. రెడ్డి (పి. డి.-ఎఫ్) ప్రవేశ పెట్టిన రెండు వాయిదా తీర్మానాలను నేడు రాష్ట్ర అసెంబ్లీలో డిప్యూటీస్పీకర్ శ్రీ పంపన్న గౌడ తోసిపుచ్చారు.

రాష్ట్రంలో అధికవర్షాలవల్ల జరిగిన నష్టము ప్రజలకు కావలసిన సహాయాన్ని గూర్చి అధికారులకుగాని మంత్రులకుగాని తెలియజరిచితే చాలునని ముఖ్యమంత్రి రామకృష్ణరావు గారు వాయిదా తీర్మానాన్ని త్యజింపకేకిస్తూ తెలిపారు. ఆయన వర్ష బాధితులకు జరిగిన సహాయతా కార్యక్రమాన్ని వివరిస్తూ ఇలా తెలిపారు:

"ఉస్మానాబాద్ జిల్లాలోని లాతూరు తాలూకా వర్షంవల్ల నష్టపోయినవారి సహాయార్థం రు. 5 లేదా రెవెన్యూ బోర్డు ద్వారా, ఖమ్మం రు 5 లేదా వరదబాధితి నిధి నుండి మంజూరుచేయబడ్డాయి. లాతూరులో 500 మందికి నష్టం కలిగింది, 208 ఇళ్ళు పూర్తిగాను 150 కొద్దిగాను దెబ్బతిన్నాయి. నిరాశ్రయులైనవారు ధర్మశాలలు, దేవాలయాలు వగైరా స్థలాల్లో నివసిస్తున్నారు. ఇంజెక్షన్లు లేక్కల నుండి అవసరమైన ధనాన్ని సహాయంగా ఇవ్వడానికి కలెక్టర్లకు ఆదేశాలివ్వబడ్డాయి.

బీడ్, ఔరంగాబాద్, నాందేడ్ జిల్లాల్లో కొన్నిచోట్ల పంటలు కొట్టిపోయాయి. సహాయం జరుగుతున్నది. ఔరంగాబాద్, ఖమ్మం, నుల్బర్గాల్లో పరిస్థితి అంత తీవ్రంగాలేదు. ఖమ్మం కలెక్టరు భారీవర్షాలు లేవనికూడా తెలిపారు. అయినా గోదావరి నీటిమట్టం ఎప్పుడైనా పెరుగవచ్చు కాబట్టి జాగ్రత్తగాఉండాలని జిల్లా అధికారులకు రెవెన్యూబోర్డు ఆదేశాలిచ్చింది. ఇటీవలి గోదావరి వరదలవల్ల హైదరాబాద్ రాష్ట్రానికి దెబ్బతగలలేదు.

రెవెన్యూబోర్డు వారు రు. 5 లేదా నుల్బర్గాలో, ఖమ్మంలో 5 లేదా వర్షబాధితికి సహాయార్థం అందజేశారు. కాంగ్రెస్ కమిటీలు, మున్సిపల్ కమిటీల సహకారంతో సత్వర దర్యాప్తు తీసుకుంటున్నాం. కౌరు కమీషనర్ (రెవెన్యూబోర్డు సభ్యుడు) విజర్ ఉస్మానాబాద్‌ల వర్షపాతం పరిశీలించారు కూడా. ఆయన రెండురోజుల్లో వస్తారు. ప్రభుత్వం తమవంతు అన్ని చర్యలూ తీసుకుంటుంది. బిహార్, బెంగాల్, అస్సాంలలో వరదలు వచ్చాయి కాని ఏ ఎం. ఎల్. ఏ కూడా అక్కడ వాయిదా తీర్మానాలు తేలేదు. ప్రభుత్వ సహాయతా కార్యక్రమానికి దోహదపడే పనిచేయాలి గాని ఇట్టి వాయిదా తీర్మానాలు అవసరం"

శ్రీ దేశముఖ్ కాసు రాజకీయ దృష్టితో తన తీర్మానాన్ని తేలేసు తెలిపారు.

తర్వాత శ్రీ ఎ-ఎల్- ఎన్-రెడ్డి గారు వాయిదా తీర్మానం ద్వారా చాట్ల గ్రామదేశముఖ్ బీ రిస్వేగూ జాగ్రామంలో పోలీసునహాయంతో కమ్యూనిస్టులూ కిసాన్‌సభా వర్కర్లపై దౌర్జన్యాలు జరిపారని కాంక్షించిన ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ ఎన్లీకర్ సమాధానమిచ్చారు. వాయిదా తీర్మానం అనవసరమని తెలుగుగాడిప్యూటీస్పీకర్ తీర్మానాన్ని తోసిపుచ్చారు.

కార్పొరేషన్ల బిల్లుపై చర్చ

ఈ వేళ అసెంబ్లీలో తిరిగి కార్పొరేషన్ల బిల్లుపై క్లాజువారీ చర్చజరిగి 72 నుండి 84, 86 నుండి 93 క్లాజులు వరకు ఆమోదింపబడ్డాయి. ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పునకు సంబంధించిన 85వ క్లాజు చర్చనివలజరిగింది. సోమవారం అసెంబ్లీ సోమవారం మధ్యాహ్నానికి వాయిదా పడింది.

90వ క్లాజు మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నికలు చెందినది. దీనిపై తీవ్రవిమర్శ జరిగింది. మేయర్‌కు అధికారాలు లేకుండా కమీషనర్ చేతిలో కీలుబొమ్మను చేస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు

(6వ కాలం చూడుడు)

పశ్చిమ జర్మనీ-రష్యా రాయబార చర్చలు

ఫలించగలవనీ, జర్మనీ ఏకీకరణమే తమ ఆశయమనీ బుల్గానిన్

మాస్కో, సెప్టెం 9

పశ్చిమ జర్మనీ, రష్యాలమధ్యసాధారణ రాయబార సంబంధాలేర్పడగల పని త్వరలో జరుగుతుందనీ, మాస్కోలో రాయబార కార్యాలయాలు తెరవవచ్చునని యీ వేళ పశ్చిమ జర్మనీ, రష్యాలమధ్య సమాలోచనలను ప్రారంభిస్తూ రష్యా ప్రధాని మార్షల్ బుల్గానిన్ ఆశించాడు.

జర్మనీ ఏకీకరణ సమస్యను చర్చించడానికికూడా తాము అంగీకరించామనీ కాని స్వాధీన మండలాలు దానికి అడ్డంకిగలవనీ అయినా యీ సమస్య పూర్తిగా జర్మన్ల సమస్యనీ బుల్గానిన్ అన్నాడు. పశ్చిమ, తూర్పు జర్మనీలను సమాన ప్రాతినిధ్యపైచూసి విశ్వశాంతి భద్రతల దృష్ట్యా అంతర్జాతీయ ఒడంబడికలకు సంబంధించి జర్మనీ ఏకీకరణ సమస్య ఉందనీ యీ ఏకీకరణకి రష్యాకూడా కోరుతున్నదనీ బుల్గానిన్ అన్నాడు.

పశ్చిమజర్మనీ, రష్యాలమధ్య సంబంధాలు తమదురాదని ప్రయత్నించే వర్గాలున్నాయంటూ ఆయన దీనివల్ల యూరప్‌లో సర్వనాశనకరమైన యుద్ధం రాగలదని హెచ్చరించాడు.

ఆసమయి రాజకీయాల కతీతంగాఉంచాలనీ అన్నారు. శ్రీ పుల్లారెడ్డి (కాం) కూడా సవరణను వ్యతిరేకించారు.

మంత్రి శ్రీ ఎల్లోటే జవాబిస్తూ మేయర్ ఎన్నిక రహస్యంగానా బహిరంగంగానా జరగాల్సింది అని తేల్చుకోవలసిందని కార్పొరేషన్ చేసన్నారు. మేయర్‌కు స్పెషల్ అధికారాలు ఇవ్వడం ప్రమాదంలో ఎగ్కడాలేదు. జూనియర్, సీనియర్ నగరాల్లో వరలే మేయర్ చేతిలో ఎన్నుకోబడ్డవారు, లేదా న్యూయార్క్, షికాగోల్లోవలె ప్రభుత్వంచే నామినేట్ అయినవారు అనుకున్నారు. స్పెషల్ అధికారాలుంటాయి కాని హైదరాబాద్ మేయర్ పద్ధతి, ఇతరయోగ్యతలు కలిగిన వ్యక్తి అని ఎల్లోటే వివరించారు.

[8వ కాలం తరువాయి]

మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక రహస్య ఓటింగ్ ద్వారా జరగాలని అక్బర్ హుస్సేన్ సవరణ తెచ్చారు. శ్రీ జి-విజయ(కాం)సవరణను వ్యతిరేకిస్తూ మేయర్‌కలాగికాక మూడేళ్ళకు ఒకసారి ఉండాలని మేయర్‌కు స్పెషల్ అధికారాలు తొలగించ (ప్రమాదమని రెవెన్యూబోర్డు ఆదేశాలిచ్చింది. ఇటీవలి గోదావరి వరదలవల్ల హైదరాబాద్ రాష్ట్రానికి దెబ్బతగలలేదు.

రెవెన్యూబోర్డు వారు రు. 5 లేదా నుల్బర్గాలో, ఖమ్మంలో 5 లేదు వర్షబాధితికి సహాయార్థం అందజేశారు. కాంగ్రెస్ కమిటీలు, మున్సిపల్ కమిటీల సహకారంతో సత్వర దర్యాప్తు తీసుకుంటున్నాం. కౌరు కమీషనర్ (రెవెన్యూబోర్డు సభ్యుడు) విజర్ ఉస్మానాబాద్‌ల వర్షపాతం పరిశీలించారు కూడా. ఆయన రెండురోజుల్లో వస్తారు. ప్రభుత్వం తమవంతు అన్ని చర్యలూ తీసుకుంటుంది. బిహార్, బెంగాల్, అస్సాంలలో వరదలు వచ్చాయి కాని ఏ ఎం. ఎల్. ఏ కూడా అక్కడ వాయిదా తీర్మానాలు తేలేదు. ప్రభుత్వ సహాయతా కార్యక్రమానికి దోహదపడే పనిచేయాలి గాని ఇట్టి వాయిదా తీర్మానాలు అవసరం"

శ్రీ దేశముఖ్ కాసు రాజకీయ దృష్టితో తన తీర్మానాన్ని తేలేసు తెలిపారు.

తర్వాత శ్రీ ఎ-ఎల్- ఎన్-రెడ్డి గారు వాయిదా తీర్మానం ద్వారా చాట్ల గ్రామదేశముఖ్ బీ రిస్వేగూ జాగ్రామంలో పోలీసునహాయంతో కమ్యూనిస్టులూ కిసాన్‌సభా వర్కర్లపై దౌర్జన్యాలు జరిపారని కాంక్షించిన ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ ఎన్లీకర్ సమాధానమిచ్చారు. వాయిదా తీర్మానం అనవసరమని తెలుగుగాడిప్యూటీస్పీకర్ తీర్మానాన్ని తోసిపుచ్చారు.

కార్పొరేషన్ల బిల్లుపై చర్చ

ఈ వేళ అసెంబ్లీలో తిరిగి కార్పొరేషన్ల బిల్లుపై క్లాజువారీ చర్చజరిగి 72 నుండి 84, 86 నుండి 93 క్లాజులు వరకు ఆమోదింపబడ్డాయి. ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పునకు సంబంధించిన 85వ క్లాజు చర్చనివలజరిగింది. సోమవారం అసెంబ్లీ సోమవారం మధ్యాహ్నానికి వాయిదా పడింది.

90వ క్లాజు మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నికలు చెందినది. దీనిపై తీవ్రవిమర్శ జరిగింది. మేయర్‌కు అధికారాలు లేకుండా కమీషనర్ చేతిలో కీలుబొమ్మను చేస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు

(6వ కాలం చూడుడు)

రాజ్యసభలో మంత్రులకోసం వెతుకులాట!

న్యూయార్క్, సెప్టెం 9

ఈ వేళ రాజ్యసభలో కార్యక్రమం ప్రారంభమయ్యేసరికి ట్రెజరీ బెంచీల్లో ఒక్కమంత్రికూడా లేరు! ప్రశ్నోత్తరాల సమయాలేనందున న్యాయశాఖామంత్రి హిందూ వారసత్వం బిల్లుపై సెలెక్ట్ కమిటీ నివేదికను ప్రవేశ పెట్టడానికి అనుమతి కోరవలసి ఉంది.

మంత్రి పాటస్కర్ విరిగి అనైన్మన్ డా॥ రాధాకృష్ణన్ తెలిశారు, చీఫ్విప్ మంత్రికోసం వెళ్ళారు. పార్లమెంటరీ కార్యదర్శి రాజగోపాలన్ చివరకు మంత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు.

తర్వాత ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్ బిల్లుపై దర్శకుడు కిషన్ చంద్ (పి.ఎస్.పి.) ప్రశ్నలడిగిన్నాడు. మేయర్ ఎన్నికలు రహస్యంగానా బహిరంగంగానా జరగాల్సింది అని తేల్చుకోవలసిందని కార్పొరేషన్ చేసన్నారు. మేయర్‌కు స్పెషల్ అధికారాలు ఇవ్వడం ప్రమాదంలో ఎగ్కడాలేదు. జూనియర్, సీనియర్ నగరాల్లో వరలే మేయర్ చేతిలో ఎన్నుకోబడ్డవారు, లేదా న్యూయార్క్, షికాగోల్లోవలె ప్రభుత్వంచే నామినేట్ అయినవారు అనుకున్నారు. స్పెషల్ అధికారాలుంటాయి కాని హైదరాబాద్ మేయర్ పద్ధతి, ఇతరయోగ్యతలు కలిగిన వ్యక్తి అని ఎల్లోటే వివరించారు.

గోవాకు హైద్రాబాద్ కాంగ్రెస్ సత్యాగ్రహులు

నేడే బెల్గాంనుండి కాలినడక ప్రయాణం: శ్రీ గద్రేగురూజీ సత్యాగ్రహనిశ్చయం

బెల్గాం, సెప్టెం 9

శ్రీగద్రేగురూజీ 11వతేదీన సత్యాగ్రహంచేయడానికి నిశ్చయించారు- నేడాయన సాయంత్రానికల్లా ఇక్కడికి వచ్చి బొంబాయి ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయిని కలిసినందున ఆయన్ని కలిసేందుకు పూనా వెళ్ళారు-

ఈ వేళ సాయంత్రానికి అన్నిచోట్ల సత్యాగ్రహులను పోలీసులు పోలీసు లేక- వారు కాలినడకపై గోవా సరిహద్దు చేరుకోవాలని తీర్మానించారు. వీరిలో 15మంది కాంగ్రెస్ వారును ఇరువురు మహిళలు ఉన్నారు. కాంగ్రెస్ వారుమీ-బి-సి-సి తీర్మానంతప్పక్కా కాంగ్రెస్‌కు రాజీనామా ఇవ్వకలదనివారు కూడా నీకారాం అందేకరాంతను 72 సంవత్సరాల హైదరాబాదుకూర్ కాంగ్రెస్‌వారు (ప్రత్యేక సభ్యులు) 15సంవత్సరాలు జైల్లో (కడిగారు) కాంగ్రెస్ గోవా విభాగాన్ని నిర్వహించారు-

గోవాకు పోతున్న యీబట్టులో కలు కాంగ్రెస్ వారిలో రంగరు హైద్రాబాద్ వారు ఇద్దరు మైసూరు వారు, ఇరువురు తూర్పు బంగాల్ వారు, ముగ్గురు ఆంధ్రులు, ఇద్దరు యు-పి, ఒకరు పశ్చిమ బెంగాల్ వారు ఉన్నారు-

ఖమ్మంలో గోవాసరిహద్దుకు ప్రయాణం చేయడానికి పోలీసులు ఉద్యమం దాన ఖమ్మంకు అడ్డుకాలుస్తూ రోడ్డు మీద ప్రశాంతంగాఉండిన 28మంది సత్యాగ్రహులను నేడు పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు-మీరంతా హైదరాబాద్‌కు చెందిన శ్రీమతి నలాదేవి యమ్మాల్గార్ అను నామె కూడా కలదు-

పాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం

హైదరాబాద్, సెప్టెం 9

పాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ల చట్టం, నౌకరు సెలవునాలచట్టం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలములో రాష్ట్రంలోని సుమారు 45 నగరాలకు వర్తింపజేయ బడగలదు. ప్రస్తుతం యీచట్టాలు రాష్ట్రంలోగల 240 నగరాల్లోను 35 నగరాలందు మాత్రమే అమల్లో ఉన్నాయి.

అధిక వర్షాలవల్ల దెబ్బతిన్నవారికి సహాయతా కృషి

అసెంబ్లీలో ముఖ్య మంత్రి వివరణ: మేయర్ల అధికారాలనుగూర్చి చర్చ

హైదరాబాద్, సెప్టెం 9

రాష్ట్రంలో అధికవర్షాలవల్ల వివిధ ప్రాంతాల్లో నష్టపడ్డవారి సహాయాన్ని గూర్చి శ్రీఆర్. పి. దేశముఖ్ (యు.డి.పి), చాట్ల గ్రామంలో పోలీసు దౌర్జన్యాలనుగూర్చి శ్రీ ఎ.ఎల్.ఎన్. రెడ్డి (పి. డి.-ఎఫ్) ప్రవేశ పెట్టిన రెండు వాయిదా తీర్మానాలను నేడు రాష్ట్ర అసెంబ్లీలోడిప్యూటీస్పీకర్ శ్రీ పంపన్న గౌడ తోసిపుచ్చారు.

రాష్ట్రంలో అధికవర్షాలవల్ల జరిగిన నష్టము ప్రజలకు కావలసిన సహాయాన్ని గూర్చి అధికారులకుగాని మంత్రులకుగాని తెలియజరిచితే చాలునని ముఖ్యమంత్రి రామకృష్ణరావు గారు వాయిదా తీర్మానాన్ని త్యజింపకేకిస్తూ తెలిపారు. ఆయన వర్ష బాధితులకు జరిగిన సహాయతా కార్యక్రమాన్ని వివరిస్తూ ఇలా తెలిపారు:

"ఉస్మానాబాద్ జిల్లాలోని లాతూరు తాలూకా వర్షంవల్ల నష్టపోయినవారి సహాయార్థం రు. 5 లేదా రెవెన్యూ బోర్డు ద్వారా, ఖమ్మం రు 5 లేదు వరదబాధితి నిధినుండి మంజూరుచేయబడ్డాయి. లాతూరులో 500 మందికి నష్టంకలిగింది, 208 ఇళ్ళు పూర్తిగాను 150 కొద్దిగాను దెబ్బతిన్నాయి. నిరాశ్రయులైనవారు ధర్మశాలలు, దేవాలయాలు వగైరా స్థలాల్లో నివసిస్తున్నారు. ఇంజెక్షన్లు లెక్కల నుండి అవసరమైన ధనాన్ని సహాయంగా ఇవ్వడానికి కలెక్టర్లకు ఆదేశాలివ్వబడ్డాయి.

బీడ్, ఔరంగాబాద్, నాందేడ్ జిల్లాల్లో కొన్నిచోట్ల పంటలు కొట్టి

ఒరిస్సాలో కోర్టుల మూసివేత

కటక్, సెప్టెం 9

ఒరిస్సాలో వరదల కారణంగా ఏర్పడిన అసాధారణ ఫలితంగా హైకోర్టులో సహా కోర్టులన్నీ సెప్టెంబర్ 21 వ తేదీ మూసివేయబడ్డాయి.

ఉద్యోగానికి స్త్రీల అనర్హత

ఒక ఇన్సూరెన్సు కంపెనీ నిర్ణయానికి సతారా మహిళా సంఘ నిరసన

పూనా, సెప్టెం 9

స్త్రీలకు అన్ని రంగాలలోనూ పురుషులతో సమానత్వం కల్పించబడిన ఈ కాలంలో కూడ స్త్రీగా వుండటం ఉద్యోగాన్ని పొందడానికి అనర్హత అవుతున్నది.

సతారా మహిళా సంస్థ అయిన "సైజయంతి మండలి" దేశంలోని ఒక ప్రముఖ ఇన్సూరెన్సు కంపెనీ డైరెక్టర్ల బోర్డుకు ఒక విజ్ఞప్తి చేస్తూ పదవికి అన్ని విధాల అర్హతను కలిగి వున్నా స్త్రీలను కంపెనీ ఉద్యోగాలకు తీసుకొనరాదనే నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని కోరారు.

కాని డైరెక్టర్లు సతారా మహిళల అభ్యర్థనను పూర్తిగా త్రోసివేశారు.

[యు. పి. ఐ.]

రాకుమారిని వెండ్లాడిన భారత సైనికాధికారి

న్యూఢిల్లీ, సెప్టెం 9

కాంబోడియాలో అంతర్జాతీయ పరిశీలనా సంఘంలో భారత సైనిక శాఖ కెప్టెన్‌గా పనిచేస్తున్న ఒకయువ అధికారి ఒక కాంబోడియా రాకుమారిని వెండ్లాడినట్లు తెలియవచ్చింది.

దీనిపై ఆ కెప్టెన్ తండ్రి - స్థానిక వ్యాపారస్తుడు - తన కుమారుడు ఇంత వరకు సాధించిన విజయమే దేనికీ బహుశా శాంతి, స్నేహ విధానాన్ని కుమారుడు అనుసరిస్తుండవచ్చునని వ్యాఖ్యానించాడు.

(యు. పి. ఐ.)

రాకుమారిని వెండ్లాడిన భారత సైనికాధికారి

న్యూఢిల్లీ, సెప్టెం 9

కాంబోడియాలో అంతర్జాతీయ పరిశీలనా సంఘంలో భారత సైనిక శాఖ కెప్టెన్‌గా పనిచేస్తున్న ఒకయువ అధికారి ఒక కాంబోడియా రాకుమారిని వెండ్లాడినట్లు తెలియవచ్చింది.

దీనిపై ఆ కెప్టెన్ తండ్రి - స్థానిక వ్యాపారస్తుడు - తన కుమారుడు ఇంత వరకు సాధించిన విజయమే దేనికీ బహుశా శాంతి, స్నేహ విధానాన్ని కుమారుడు అనుసరిస్తుండవచ్చునని వ్యాఖ్యానించాడు.

(యు. పి. ఐ.)

విమానాల ద్వారా ఆహార సామగ్రి

ఒరిస్సాలోని వరదప్రాంతాలకు చేరవేత

కొత్తఢిల్లీ, సెప్టెం 9

ఒరిస్సాలో వరదల కారణ ప్రాంతాల ప్రజలనహాయార్థం విమానాలపై నుండి ఆహారధాన్యాలు తదితర అవసరవస్తువులు సరఫరా చేయబడుతున్నవి.

భువనేశ్వరానికి ప్రధానంగా విమానాలద్వారా ఆహార తదితర సామగ్రి చేర్చబడుతున్నది. అయితే ఉన్నల వస్తువులు ఇంతవరకు సరఫరా చేయబడినవి. ఈవిధంగా మొత్తం 50 టన్నుల ఆహారధాన్యాలు సరఫరా చేయబడినవి.

(యు. పి. ఐ)

ఆర్యవైదిక విశ్వశాంతి మహాయజ్ఞము

హయిద్రాబాదు, సెప్టెం 9

11-9-55 ఆదివారం ఉదయము గం॥ 7 నుండి గోపాలహల్ మాల్ మైదానమున దేవాలయమువద్ద పండిత గణపతిరావుగారి పౌరోహిత్యంలో పూర్ణాహుతి అఖండభగవన్నామ సంకీర్తనము జరుగగలదు.

యన్మథ సం॥ అధిక భాద్రపద బు॥ తా॥ 10-13 శుక్ర మ. 2-8 రా. వ. 9-58 శు; 11-27 వరకు.

సామూహిక కుటుంబం

భూమి, సంపత్తి, శక్తి పరమేశ్వర ప్రసాదం. ఆయన ఉపయోగం నిమిత్తమే అవి వుంటున్నవి. అందువల్ల వాటిని అందరికీ ఉపయుక్తంగా వుండే రీతిని వినియోగించవలెను. అందరిదీ ఒక సామూహిక కుటుంబం కావలెను. కుటుంబంలో కలిసిమెలిసి పనులు చేసుకుంటున్నట్లే, సమాజములోనూ చేసుకోవలెను.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 సెప్టెంబరు 10 శనివారము

గోవా విమోచన సమస్య

వ్యక్తిగత సత్యాగ్రహాన్ని కూడా నిషేధిస్తూ అఖిల భారత కాంగ్రెసుకమిటీ తీర్మానించిన పిదప గోవా విమోచన సమస్య ఒక నవీన రూపాన్ని దాల్చింది. వామపక్షులవారు తదితరులు కలసి అక్టోబరు 2 వ తేదీన మరొక పర్యాయం మూకసత్యాగ్రహం చేయుటకు ప్రయత్నాలు గావిస్తూనే యున్నారు. కాని బొంబాయి ప్రభుత్వం గోవా సరిహద్దులను సంపూర్ణముగా మూసివేసిన కారణాన పెద్ద పెట్టున సత్యాగ్రహముచేయుట సాధ్యపడక పోవచ్చును. గత వారంలో ఆచార్య కృపలానీ సమావేశపరచిన వామపక్షుల ప్రతినిధులు యీ విషయాన్ని గూర్చి చర్చించియుండిరి. ఇంత వరకు గోవా విమోచన పోరాటాన్ని సాగించే భారాన్ని మహారాష్ట్ర నాయకులే వహించియుండిరి. కాని యిక ముందే ఉద్యమానికి అఖిలభారత నాయకత్వం అవసరమని భావించబడుచున్నది.

గోవా విషయములో ఇండియా ప్రభుత్వ వైఖరి అందర్ని సంతృప్తిపరచునదిగా లేదు. అట్లని ప్రభుత్వ నిర్ణయాన్ని నిర్లక్ష్యపరచుటకు వీలు లేదు. సత్యాగ్రహం పనికి రాదని ఏ. ఐ. సి. సి. తీర్మానించి ఇండియా ప్రభుత్వము గోవా సరిహద్దులను మూసివేయుటలో గోవా విమోచన బాధ్యతను అంతయు భారత ప్రభుత్వమే స్వీకరించినట్లు భావించవలెను. సదుద్దేశాలు గల భారత ప్రభుత్వానికి యిబ్బందులు కల్పించకుండా అది అవలంబించనున్న విధానములో సహకరించి గోవా సత్వర విమోచనకై తోడ్పడుట యీ సందర్భంలో భారతీయుల కర్తవ్యమైపోయింది. ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం ఉత్తమమైనదా కాదా అనే వివాదములో పడుటకన్న ప్రభుత్వము స్వీకరించిన బాధ్యతను అది నిర్వహించుటయందు తోడ్పడుట మేలు. కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ స్పష్టపరచినట్లు గోవా సమస్యను పార్టీలకు అతీతమైన జాతీయ సమస్యగా భావించవలసియున్నది. అన్ని పార్టీలవారి విషయాన్నిగుర్తిస్తే ఇండియా ప్రభుత్వం తలపెట్టిన పని కొంత సులభసాధ్యంగా మారవచ్చును.

ప్రతిపక్షాలవారు అభిప్రాయపడినట్లు ఏ.ఐ.సి.సి. తీర్మానం వల్ల గోవా ప్రజలు అధైర్యపడలేదు. వారు ఆంతరంగిక పోరాటాన్ని సాగిస్తూనే వున్నారు, చిట్టచివరకు విజయాన్ని సాధించగలమనే విశ్వాసం వారిలో వుంటే చాలు.

ఇండియా ప్రభుత్వం అవలంబించిన ఆర్థిక దిగ్బంధన ఫలితం అప్పుడే కానవస్తున్నది. పోర్చుగీసు ప్రభుత్వం డయ్యూపై పూర్తిగా ఆశలు వదలుకొని దాని పాలన పట్ల అశ్రద్ధకనబరుస్తున్నట్లు వార్తలు అందుచున్నవి. సరిపాలనా భారాన్ని వహించజాలక పోర్చుగీసు ప్రభుత్వము నేడు డయ్యూను వదలివేస్తే అది రేపు అదేవిధంగా గోవాను కూడ వదలి లోక ముడుచుకొని పారిపోవలసి వస్తుంది. ఈ విధముగా యేర్పడుచున్న చిన్న పలుగుళ్ళు పెద్ద నెరెలుగా మారి పోర్చుగీసు ప్రభుత్వాన్ని పతనంచేయకమానవు.

కరాచికి ఢిల్లీప్రతినిధి వర్గం

వరదల నిరోధానికి సమష్టిచర్యల తీసుకొనుటకై

కరాచి, సెప్టెం 9

తూర్పు పాకిస్థాన్‌లోను భారత దేశపు తూర్పు జిల్లాలలోను వరదల నిరోధానికి సమష్టి చర్యలతీసుకొనుట విషయాన్ని చర్చించుటకైనలుగురుసభ్యుల భారత ప్రతినిధివర్గం కరాచికి వచ్చినది.

ఈ ప్రతినిధివర్గానికి భారత ప్రభుత్వం కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమీషన్ చైర్మన్ కన్వర్ సింగ్ నాయకుడుగనిలో కేంద్రజలవిద్యుచ్ఛక్తి మరియు ఇరిగేషన్ మంత్రాంగ అధికారులు కలరు.

(యు. పి. ఐ)

ఉర్దూహాలు నిర్మాణం

రు. 31 వేల వసూలు

హయిద్రాబాద్, సెప్టెం 9

అంజుమన్ తరఫు ఉర్దూ, ఉర్దూ హాల్ నిర్మాణానికై ప్రారంభించిన నిధి రు. 1007 విరాళాలు వసూలయినవి. ఈ మొత్తం మరియు పూర్వపు నిలువ కలుపుకొని రు. 31145 అయినవి.

నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ బహద్దర్ రు. 500 జా॥ నయ్యద్ హుసేన్, రాజాలక్ష్మారెడ్డి, రాజా కన్నయ్యలాల్, నయీముద్దీన్ రహమాన్‌కి ద్వాయి కరాములాఖాన్ తలా వంద రూపాయలు విరాళంగా ఇటీవల ఉర్దూహాలు నిర్మాణానికై ఇచ్చారు. (ఎ-ఎన్-ఎస్)

పౌరసంస్థల వ్యవహారాల శిక్షణ తరగతులు

హయిద్రాబాదు, సెప్టెం 9

వివిధ స్థానికసంస్థలకు ఎన్నికయిన హరిజనసభ్యులు ఐకీర్ బాగ్‌లోని దళిత తరగతుల లీగ్ కేంద్ర కార్యాలయంలో ఈనెల 15, 16 తేదీలలో నడుపబడే పౌరసంస్థల వ్యవహారాల శిక్షణ తరగతులవల్ల లాభం పొందవలసినదిగా పరిషత్జాతి సంఘ అధ్యక్షులు శ్రీ శంకర్‌దేవ్ కోరుకున్నారు.

(ఎ-ఎన్-ఎస్)

న్యూఢిల్లీలో శ్రీమతి సరోజినీనాయుడు జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన విందులో పాల్గొన్న ఎ. ఐ. సి. సి. ప్రముఖ సభ్యులు, హైద్రాబాద్, పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాల మంత్రులను యీ ఫోటోలో చూడవచ్చు. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్, హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు, మంత్రులు డా॥ మేల్కోటే, వినాయకరావు విద్యాలంకార్‌లు కూడ యిందు గలరు.

ప్రత్యేక తెలంగాణరాష్ట్ర నిర్మాణానికి సిఫార్సు?

అంతా ఊహాగానమేనని ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల ప్రకటన

హైద్రాబాద్, సెప్టెం 9

రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ నివేదికను అఖిల భారత కాంగ్రెసు కమిటీ వచ్చే అక్టోబరులో సమావేశమై చర్చిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీబూర్గుల రామకృష్ణారావుగారు నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ హైద్రాబాద్ రాష్ట్రాన్ని విభజించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రనిర్మాణానికి సిఫార్సు చేస్తుందని తనకు గట్టిగా తెలిసినట్లు ముంగళివారంనాడు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు చేసిన ప్రకటనను ఆయన దృష్టికి తీసుకొనిరాగా యిలాఅన్నారు. 'అలాంటి విషయమేమీ నాకు తెలియదు. ఈ సందర్భంలో అన్ని విధాల ఊహాగానాలూ బయలుదేరినవి. నాకు తెలిసినంతవరకు ఢిల్లీలోని వారితో సహా ఎవ్వరికీ కమీషన్ సిఫార్సు ఏమైవుంటాయో తెలియదు.'

కమీషన్ సిఫార్సులు ఏమైనాప్రజలు వాటిపై ఎట్టి ఆందోళనను లేవదీయక ఆమోదించాలని ఆయన అన్నారు.

ప్రెస్ కమీషన్ సిఫార్సులు

రాజ్యసభ ఆమోదించేటట్లు చేయాలని నెహ్రూకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెం 9

ఢిల్లీ జర్నలిస్టుల సంఘం ప్రధాని నెహ్రూకు ఒక టెలిగ్రాంను పంపుతూ వచ్చేవారం రాజ్యసభలో ప్రెస్ కమీషన్ నివేదికపై చర్చజరిగే ముందు పెంటనే కలుగచేసుకొని ఆనివేదికలోని ముఖ్య సిఫార్సులు చట్టరూపం ధరించేటట్లు ప్రభుత్వ ఆమోదాన్ని పొందేటట్లు చూడాలని కోరింది.

నిన్న జరిగిన సంఘసర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానాన్ని చేస్తూ ప్రధానికి చేసిన విజ్ఞప్తిలో యిలా పేర్కొన్నది. 'లోకసభలో చర్చవచ్చినట్లుగా ప్రెస్ కమీషన్ సిఫార్సుల్ని అనులరచడంపై కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి అవలంబించిన వైఖరి చాల నిరాశాజనకంగావుంది. మీరు యిటీవల చేసిన ప్రకటనలో కమీషన్ సిఫార్సులలో అధిక భాగం ఆమోదించబడునని పేర్కొన్న తరువాత ఆ వైఖరి మరీ అసంతృప్తికి దారితీసింది.'

ఈ సమావేశంలో ఆమోదించబడిన మరో తీర్మానంలో ప్రెస్ రిజిస్ట్రార్‌ను వెలకొల్పాలని సంకల్పించిన బిల్లును ఆహ్వానిస్తూ పత్రికల నిర్వహణ, వ్యాపార అంశాలపై సమాచారాన్ని సేకరించాలనే విషయమై బిల్లు ఆశయాలను అభినందించినది. ఈ బిల్లును కొంతగా సవరించాలని సంఘం కోరింది.

ఇండియన్ సైన్సు కాంగ్రెస్

ఆగ్రాలో 43 వ మహాసభ

బరోడా, సెప్టెంబర్ 9

ఇండియన్ సైన్సు కాంగ్రెస్ 43వ సమావేశం ఆగ్రాలో వేసవిలో బిజికల్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ ఎమ్. ఎస్. కృష్ణన్ అధ్యక్షతన జరుగగలదు. ప్రధాని నెహ్రూ ఈ సమావేశాల ప్రారంభిస్తారు.

యు. పి. గవర్నర్ కె. ఎమ్. మున్షి ఈ సభల పోషకులుగా వ్యవహరిస్తారు.

ఇప్పటివరకు సిద్ధంచేయబడిన శాస్త్రీయ కార్యక్రమాన్ని అనుసరించి, భారతదేశంలోని తొలిఅటామిక్ రియాక్టర్‌పై డాక్టర్ హెచ్. జె. భాభా, భారతదేశంలోని సూనామి పదప్రై పి. ఇవాన్స్, భారతదేశపు ప్లానింగ్‌పై ప్రొఫెసర్ పి. సి. మహాలానోబిస్ మున్నగువారలు ప్రసంగిస్తారు. ఈ సభలకు పలువురు విదేశీ సైంటిస్టులుగూడా హాజరవుతున్నారు.

(యు. పి. ఐ)

ఈజిప్టు ఉపప్రధాని ఢిల్లీరాక

స్టేషన్ వద్ద ఘనస్వాగతం

కొత్తఢిల్లీ సెప్టెంబర్ 9

ఈజిప్టు డిప్యూటీమంత్రి గమాల్ సాలెకు ఇక్కడికి రాగా ఘనమైన స్వాగతం ఇవ్వబడినది. రైల్వేస్టేషన్‌లో విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ మంత్రి డాక్టర్ నయ్యద్ మహమూద్ విదేశాంగ వ్యవహారాల డిప్యూటీమంత్రి ఎ. కె. చాందా, భారతప్రభుత్వ చీఫ్ ఆఫ్. ప్రొటోకోల్, భారతదేశంలోని సైనా రాయబారి, ఈజిప్టుచార్జిడిఅఫేర్స్ ఇంకా పలువురుఉన్నతాధికారులు వీరినిఆహ్వానించారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ సాలెమ్ భారతదేశానికి రావడం భారతుకు చాలా ఆనందకారణమైందనుకున్నారు. "మీ భారతీయులకై దశతరతరాలుగా ప్రజల సుహృద్భావ, నిస్వార్థాలను కొనితెచ్చారు. భారత ఈజిప్టుదేశాలు ప్రపంచ శాంతికై కృషిచేస్తున్నాయి. ఇవి ఇంకా చేయవలసిన కృషిచాలాకలదు. భారత దేశం సుఖ శాంతులు సౌభాగ్యంతో అభివృద్ధిచెందాలి" అనికోరుకున్నానని అన్నారు. అక్టోబర్ 14 వ తారీఖువరకు గమాల్ సాలెం భారతరాజధానిలో ఉండగలరు. ప్రధాని నెహ్రూను భారత ఉపాధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణన్, డాక్టర్ నయ్యద్ మహమూద్ లోకసభ స్పీకర్ మావలంకర్‌ను కలువగలరు. పార్లమెంటు ఉభయ సభల సమావేశాల వీక్షిస్తారుగూడాను. ఢిల్లీ పంజాబ్‌లలోని కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలనూడ దర్శిస్తారు.

(యు.పి.ఐ)

పెన్నానదికి నీటి సరఫరా సమస్య

సెప్టెంబర్ 20న త్రైపాక్షిక సమావేశంలో పరిశీలన

కర్నూలు, సెప్టెం 9

ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు పత్రికాస్థావిలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్ర, మైసూరు చీఫ్ ఇంజనీర్లు, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి సెప్టెంబర్ 20వ తేదీన సమావేశమై పెన్నానదికి నీటిసరఫరా పరిస్థితిని పరిశీలిస్తారు. తుంగభద్ర ఎడమకాలువ ప్రణాళికలో తుంగభద్రనుండి పెన్నానదికి నీటిని విడిచే విషయం ఆంధ్ర, మైసూర్ లమధ్య వివాదంగా పరిణమించిన సి-

ఆంధ్రరాష్ట్ర ద్వితీయ పంచవర్ష ప్రణాళికా విషయమై ప్లానింగ్ కమీషన్‌తో చర్చించి ఢిల్లీనుండితిరిగివచ్చిన శ్రీ సంజీవరెడ్డిగారు రాష్ట్రప్రభుత్వం సమర్పించిన ముఖ్యమయిన విద్యుచ్ఛక్తి ఇరిగేషన్ ప్రాజక్టులన్నిటిని ప్లానింగ్ కమీషన్ ఆమోదించినదన్నారు- కమీషన్ తుంగభద్ర ఎడమకాలువకు రు-కోట్లు వంశధార ప్రణాళికకు రు-2 కోట్లు ద్వితీయ ప్రణాళికలో కల్పిస్తుందని ఆయన అన్నారు. వంశధార ప్రాజక్టుకు అనులజరుపడం విషయమై ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాల మధ్య ఎట్టి యిబ్బంది లేకుండా ఒడంబడిక జరుగుతుందని ఆయనఅన్నారు-

శ్రీకాకుళం జిల్లాలోని ఎడమ పైలేరు హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రణాళికను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చవానికి ప్లానింగ్ కమీషన్ అంగీకరించినదని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రాజక్టు 75,000 కిలోవాట్లు విద్యుచ్ఛక్తిముందుగా ఉత్పత్తి చేస్తుందని, అది తరువాత 1,50,000 కిలోవాట్లకు పెరుగగలదని అన్నారు.

ప్లానింగ్ కమీషన్‌వారు లక్ష్య మరియు సంవత్సర దృష్ట్యా రాష్ట్ర ప్రతిపాదనల్ని పరిశీలించిన తరువాతనే రాష్ట్రాల ద్వితీయ ప్రణాళికల అంతిమ స్వరూపం నిర్ణయమగునని ఉపముఖ్యమంత్రి అన్నారు-

ఎయిర్ ఉద్యోగులకు గృహవసతి

ఎయిర్ కార్పొరేషన్ల ఉద్యోగుల సంఘ కార్యవర్గ తీర్మానం

హయిద్రాబాద్, సెప్టెం 9

ఎయిర్ కార్పొరేషన్ల ఉద్యోగుల సంఘ క్రొత్త కార్యవర్గం బి. కె. నరేందర్ అధ్యక్షతన సమావేశమై విమానసంస్థల ఉద్యోగులకుగృహవసతి విషయమై చర్చించినది. మేనేజిమెంటుకు ఒక స్కీమును సిద్ధంచేసి ఇవ్వటకు ఈ సమావేశంలో తీర్మానింపబడినది.

దేశపు ప్రధాన నగరాలలో ఇండ్ల సమస్య చాలా క్లిష్టమైనదిగా మారుతున్నదని కార్యవర్గం అభిప్రాయపడుతూ మేనేజిమెంటువారు ఎయిర్ కార్పొరేషన్ల ఉద్యోగులకు గృహవసతి చూపాలని కోరినది.

[యు. పి. ఐ]

బాలలఫిలిం ఉత్సవాన్ని జరుపుటకు నిజామాబాద్‌లో పిల్లల ఫిలిం సొసైటి ఏర్పరచబడినది.

(ఎ-ఎన్-ఎస్)

హైద్రాబాద్ ద్వితీయ పంచవర్షప్రణాళిక ఖర్చు

రు. 383 కోట్ల నుండి రు. 113 కోట్లకు తగ్గించబడినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

హయిద్రాబాద్, సెప్టెంబర్ 9

రు. 383 కోట్ల హయిద్రాబాద్ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను ప్లానింగ్ కమీషన్ రు. 113 కోట్ల వరకు తగ్గించివేసిందని ముఖ్యమంత్రి శ్రీబూర్గుల రామకృష్ణారావుగారు నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు వెల్లడిచేశారు.

అయినా రు.47 కోట్ల ప్రథమపంచవర్ష ప్రణాళికతో పోల్చితేయిదిచాలా ఆశాజనకంగావుంది.

దేశంలో అన్నిరాష్ట్రాలకు కలిసి కేటాయించిన రు. 2,250 కోట్లలోనూ ఈ రు. 113 కోట్ల కేటాయింపుప్రస్తుతపు తాత్కాలిక అంచనాలలో చేర్చబడినట్లు ముఖ్యమంత్రి అన్నారు. రైల్వేలు, భారీ పరిశ్రమలు, వరదనియంత్రణం, రోడ్లు మున్నగువాటికి రు. 2,050 కోట్లవరకు యింకనూ కేటాయింపు జరుగవలసియుంది.

ప్లానింగ్ కమీషన్ కోరకనుగుణంగా రాష్ట్ర పంచవర్షప్రణాళిక ముసాయిదాను పునఃపరిశీలించి అంతిమ పరిశీలనకు కమీషన్‌కు పంపించవలసి వున్నదని ముఖ్యమంత్రి అన్నారు. ముసాయిదాప్రణాళికకోసం నందికొండ(నాగార్జున సాగర్), పూర్ణా, దేవరూరుప్రాజక్టులకు అవరోధం కలిగించదని, వాటికై ద్వితీయ ప్రణాళికలో కేవలం రు. 23 కోట్లు యిచ్చుటకే కేటాయించబడగలవని ముఖ్యమంత్రి వివరించారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలోసింగరేణి బొగ్గుగనులవిస్తరణకు రు.9 కోట్లు ఖర్చుపెట్టబడుతాయని ముఖ్యమంత్రి అన్నారు. కుటీర మరియు లఘుపరిశ్రమల అభివృద్ధికి రు. 6 కోట్లు కేటాయించబడును.

ఖాత్రాలో విద్యుదీకరణ జరిగినదిగాక మరో నెలరోజుల్లో సంకల్పించిన 2 ఎరువుల ఫ్యాక్టరీలను ఎక్కడఏర్పాటు చేయాలనే విషయమై యింకవరకు అంతిమ నిర్ణయం గైకొనలేదని ముఖ్యమంత్రి అన్నారు. ఈవిషయమైఉత్పత్తి మంత్రాంగం వివిధ ప్రదేశాల అర్హతలను పరిశీలిస్తున్నది. ఒకటి రెండు మాసాలలో ఈ విషయమై నిర్ణయం గైకొనబడవచ్చు.

బ్రిటిష్ నూతన హైకమీషనర్

ఢిల్లీకి సెప్టెంబర్ 11 న రాక

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 9

భారత దేశానికి బ్రిటిష్ హైకమీషనర్‌గా నియమించబడిన మాల్కొల్మ్ మాక్డొనాల్డు సెప్టెంబర్ 11 వ తేదీన ఢిల్లీకివస్తున్నారులండన్‌నుండిబి-ఒ.సి. విమానంలో బయలుదేరి 8-10 నిముషాలకు పాలం విమానాశ్రయంలోదిగగలరు.

ఢిల్లీకివచ్చిన తొలివారంలోమాక్డొనాల్డు భారతాధ్యక్షునికలని తనఅధికార పత్రాల సమర్పించగలరు. భారత ఉపాధ్యక్షుడు కేంద్ర ప్రభుత్వమంత్రులు కలువగలరు. మహాత్మాగాంధి సమాధి వద్దకువెళ్ళి శ్రద్ధాంజలిని సమర్పించగలరు. ఒక పత్రికాప్రతినిధుల సమావేశాన్ని గూడా జరుపుతారు.

(యు.పి.ఐ.)

వరదల బీభత్సం

ఒరిస్సాలో అత్యధిక నష్టాలు

కటక్, సెప్టెం 9

ఒరిస్సాలో వరదలవల్ల రెండు నేల చదరపు మైళ్ళు జలమయమైనాయి. కనీసం పదిహేను లక్షల మందయినా వరదలవల్ల నిరాశ్రయులయినారు. వరదలవల్ల కలిగిన ఆస్తినష్టం కోట్ల రూపాయలలో ఉంటుందే కాని తక్కువ కాదు. మహానది కట్టలోని నదుల నీరు మూడు అడుగులు తగ్గినది. బరోడా మరియు దాని సమీప గ్రామాలలో వరదనీరు చాలావరకు తొలగించబడినా ఇంకా పలువోట్ల మోకాళ్ళలోతునీరు ఉన్నది. ప్రజలు సర్వస్వాన్నీ కోల్పోయి చాలా హృదయ విదారక స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా స్త్రీలు, పిల్లల పరిస్థితి శోచనీయంగా ఉన్నది. వరదనీరు సముద్రానికి వెళ్ళుతూవుండల గ్రామాల కుదిచిపెట్టినది.

(యు-పి-ఐ)

తెలంగాణా రచయితల సంఘం

కేంద్ర కార్యవర్గ సమావేశ వివరాలు

హయిద్రాబాదు, సెప్టెం 9

తెలంగాణా రచయితల సంఘం కేంద్ర కార్యవర్గ సమావేశం సెప్టెంబరు 4వ తేదీ ఉదయం రసిడెన్సీ రోడ్‌లోని సంఘ కార్యాలయంలో జరిగింది. శ్రీ కాళోజీ నారాయణరావుగారు అధ్యక్షత వహించారు. సంఘ విధాన కార్యదర్శి శ్రీ సి. నారాయణ రెడ్డిగారు ఇంతవరకు జరిగిన కార్యక్రమాలను సమీక్షించారు- సంఘం తలపెట్టిన వరదాచార్య సమాయిదికి ఇంతవరకు రూ. 1180 8-0లు వసూలైనవనీ, ఇందులోనుంచి 783-8-0 లు వరదాచారిగారికి ఇవ్వబడడమైనదనీ సంఘ కోశాధికారి శ్రీ బి. రామరాజుగారు తెలిపారు. ఈ నిధినసూలు కొరకు అభిమానులకు రసీదు పుస్తకము లివ్వబడినవనీ కనుక వాటిద్వారా సాధ్యమయినంత త్వరగా తెప్పించవలెననీ నిర్ణయించబడింది. వరదాచారిగారు తమపోతనకావ్యమును సర్వాంగ సుందరంగా సరిదిద్ది అచ్చువేయించుటకొరకు సంఘాని కివ్వవలసిందిగా వారికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించడమైనది. హయిద్రాబాదు ప్రభుత్వం సంఘమునకిచ్చిన గ్రాంటును కృతజ్ఞతతో స్వీకరించడమయినది.

ప్రసిద్ధకవులగు రవయిత కీ. శే. శారద అశాల మరణంవల్ల సంతాపం తెలుపుతూ వారి ఆత్మకు శాంతికలుగుగాక యని ప్రార్థిస్తూ వారి బంధువులకు సానుభూతి తెలుపడమైనది.

కేంద్రసంఘం ద్వితీయ జుబ్లీ ఉత్సవాలు కామారెడ్డి పట్టణంలో జరుపవలసిందిగా అవధారచయితల సంఘం కోరుతూ చేసిన విజ్ఞప్తి దర్శింపబడి డిసెంబర్ నెలలో తీసుకోతగిన వార్షికోత్సవములు జరుపుటకు తీర్మానించడమైనది. వచ్చే నవంబర్ నెలలో హయిద్రాబాద్ నగరంలో భువన విజయోత్సవములు జరుపుటకు నిర్ణయించబడింది.

తుపాకి మందు వ్రేలి ముగ్గురి మృతి

మరి 8 మందికి గాయాలు: బీనా స్టేషన్‌లో సంఘటన

బొంబాయి, సెప్టెం 9

నిన్న సాయంత్రం 5 గంటలకు బీనా రైల్వే స్టేషన్‌లో జరిగిన ఒక పేలుడు ప్రమాదంవల్ల నేడాసువత్రిలో ఇరవురి స్థితి కడామవకరంగా ఉంది- ముగ్గురు గాయపడ్డవారు మరణించారు. మరి 8 గురికి కొద్దిపాటి గాయాలు తగిలాయి.

తుపాకి మందుగల పార్సిళ్ళను ట్రాలీలో ఒక ప్లాటుఫారంనుండి మరో ప్లాటుఫారానికి పోర్టర్లుతోనుకు పోతున్నప్పుడు యీ ప్రమాదం సంభవించింది. (యు-పి-ఐ)

ఒరిస్సాలో వరదలు

చిలక సరస్సు ఉప్పొంగుట

కటక్, సెప్టెంబర్ 9

భారతదేశంలోని పెద్దదగు చిల్కా సరస్సు ఉప్పొంగి దీని దిక్షునీరు పూరీ జిల్లా కాలాగాం పరియాలోనివధ్నాలు గ్రామాలలో ప్రవేశించినది.

కయా మరియు భార్గవి నదులనీరు ఈ సరస్సులో ప్రవేశించడంవల్ల గడచిన మూడు రోజులనుండి ఇదిఉప్పొంగినది. (యు. పి. ఐ.)

వారపేర్ల వ్యాపారాలు

గుర్జాబుచ్చయ్య గారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
(కల్దారుసేట్లు)

హుండ్రాబాద్ 8-9-1955

120 సేర్ల వల్లా	ఒక్కంటికి
పసుపు	200-0-0 220-0-0
పెసుళ్ళు	25-8-0 29-12-0
దొడ్డుబియ్యం	39-12-0 41-0-0
సెంబర్లు	42-0-0 44-0-0
సాంబర్లు	49-0-0 53-0-0
నూకలు	26-0-0 30-0-0
గొట్టిబియ్యం	35-0-0 35-8-0
కందులు పెద్దవి	34-0-0 36-0-0
కందులు చిన్నవి	30-0-0 31-12-0
మినుములు	36-0-0 38 0-0
లంకలు	26-8-0 27-0-0
పెసలు	26-0-0 29-0-0
శెల్లం	28-0 0 31-0-0
శెల్లకొన్నులు	20-0 0 25-8-0
మిరపకాయలు	90-0 0 150-0-0
ఉల్లిగడ్డ కొత్తది	9-0-0 12-0-0
ఉల్లిగడ్డ పాతది	20-0-0 22-0-0
చింతపండు	24-0-0 29-0-0
తనులు	27-8-0 28-0-0
నెల్లనువ్వులు	68-0-0 80-0-0
ఇలాతిపలుకులు చిన్నది (నం. 1 కి)	37-0-0
బోధనశక్తి (నం. 1 కి)	89-0-0
ఆముదాలు	30-8-0
పెద్దకందిపప్పు	46-0-0
చిన్న కందిపప్పు	44-0-0 45-0-0
శనగపప్పు	35-0-0 38-0-0
పెసరపప్పు	48-0-0
మినుపపప్పు	58-0-0 59-0-0
లంకపిండి	35-8-0
బియ్యపుపిండి	36-0-0 36-8-0

16 సేర్ల తూనము

ధనియాలు	10-0-0 11-8-0
వోము	5-0-0 6-0-0

12 సేర్ల తూనము

అల్లం	4-0-0 4-8-0
యెల్లిగడ్డ	2-8-0 4-0-0
పట్కాసూనె	10-0-0

40 సేర్ల తూనము

నెయ్యి	95-0-0 115-0-0

ఈ వ్యాపారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించి మూంగిట్టినవనుకోలు పంపచ్చు చెప్పిజాబచ్చు

హైద్రాబాదు స్టేట్ బ్యాంక్.

మెంబర్ల పరిమిత పెట్టుబడి బాధ్యతతో

స్థాపించబడిన హైద్రాబాదు స్టేటుబ్యాంకు చట్టము క్రింద

వసూలు మొత్తము	...	హాలి రు, 75,00,000
రిజర్వు ఫండు	...	„ 76,00,000
డిపాజిట్లు 30-9-1954 వరకు...		„ 16,48,35,000

భారతదేశమంతటను, 53 బ్రాంచీల ద్వారా మరియు కరెస్పాండెంట్ల ద్వారా బ్యాంకింగ్ సర్వీసు చేయుటకు సంసిద్ధులు:—

హెడ్ ఆఫీసు:— హైద్రాబాదు-(ద)

బొంబాయిలో ఆఫీసులు:

ఫోర్టు బ్రాంచి:	జవేరి బజారు బ్రాంచి	మాండవి బ్రాంచి
న్యూ ఇండియా ఎస్యూరెన్సు బిల్డింగ్స్, మహాత్మాగాంధీరోడ్.	30/32 మీర్జాపీఠి.	262-270 నర్సినాథ్ పీఠి భట్‌బజార్.
ఫోర్టు బొంబాయి.	బొంబాయి. 3.	బొంబాయి. 9.

మద్రాసు ఆఫీసు:

41, లింగిశెట్టి వీధి.

హైద్రాబాద్ రాష్ట్రములో ఆఫీసులు;—

ఆదిలాబాదు, ఔరంగాబాదు, బీడ్, భువనగిరి, బిదర్, బోధన్, సిటీబ్రాంచి (పత్తర్‌ఘట్టి) ధర్మాబాద్, జనగాం, బజార్ (సికింద్రాబాదు) గద్వాల్, గుల్బర్గా, హింగోలి, జడ్చర్ల, జగిత్యాల్, జాల్నా, జనగామ్, కరీంనగర్, ఖమ్మంమెట్టా, కొత్తగూడెం, కోప్బల్, లాతూర్, మహబూబ్‌నగర్, మహబూబ్‌గంజ్, [హైద్రాబాద్] మంచిర్యాల్, మణవాడ్, మునీరాబాద్, నాందేడ్, నారాయణ్‌పేట్, నల్గొండ, నిజామాబాదు, ఉస్మానాబాదు, పర్భని, పర్లివైద్యనాథ్, పెద్దపల్లి, పూర్ణా, రాయ్‌చూర్, సైదు, షహాబాదు, సికింద్రాబాదు, సెక్రెటేరియట్. పే ఆఫీసు [హైద్రాబాదు] సూర్యాపేట, సుల్తాన్‌బజార్, [హైద్రాబాదు] తాండూరు, ఉడ్‌గీర్, ఉద్గిర్, వైజాపూరు, వరంగల్, యాదగిరి, జహీరాబాదు.

అన్ని విధములైన ఫారిన్ ఎక్స్ఛేంజి వ్యాపారము నడుపబడును.

ఇతర సర్వీసుల వివరములు మరియు నూతనముగా హెచ్చించబడిన డిపాజిట్ రేట్ల వివరము ఏ బ్యాంకు ఆఫీసు నుండియైనను పొందవచ్చును.

కె. పి. ఆర్. మీనన్,
మేనేజింగ్ డైరెక్టర్.

మారువేరుతో మెలగిన సీతారామయ్య

మరికొన్ని వివరాలు

హైద్రాబాద్, సెప్టెం 9

తరువాత భద్రయ్యఅని పేరుమార్చుకొని హైద్రాబాద్ రాష్ట్రంలో నివసించిన సీతారామయ్య విషయమై మరికొన్ని వివరాలిప్పుడు తెలియవచ్చినవి. ఇతను 12 ఏండ్ల క్రితం ఆంధ్రపోలీస్ కస్టడీలో రైలులో ప్రయాణంచేస్తూ గోదావరి నదిలో దుమికి పరారీఅయిన విషయం పాఠకులకు విదితమే.

1943కు ముందు జరిగిన కొన్ని దోపిడీల సందర్భంలో సీతారామయ్య కొరకు పోలీసులు గాలిస్తున్నారు. అతడు పోలీసు కస్టడీనుండి తప్పించుకొన్న తరువాత భద్రయ్య అనేమారు పేరుతో తాను దొంగిలించిన ఆస్తితో హైద్రాబాద్ రాష్ట్రంలో సుఖంగా జీవించసాగాడు. కొత్తగూడెం కాలూకా శిరిపురం గ్రామపంచాయితీ బోర్డు సభ్యుడుకూడ అయినాడు. పోలీసులు ఆగస్టు 24న యితని రహస్యాన్ని బయటపెట్టి అతనిని అరెస్టు చేశారు. అతని యింటిపై దాడిజరిపి అనేక వేల విలువైన బంగారు, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనపరచుకొన్నారు. ఈ నగలు ప్రత్యేకంగా నిర్మించబడిన మూటలో పెట్టి యింటి పైకప్పు క్రింద భద్రపరిచాడు. ——

అమెరికా ధాన్యం జపానుచే కొనుబడి

ఒట్టావా, సెప్టెంబర్ 9

అమెరికా వ్యవసాయ ఉత్పత్తులలో అదనంగావున్న 5,000000 టన్నుల్ని కొనడానికి జపానువిర్పాట్లు చేసిందని జపాను వ్యవసాయమంత్రి ఇచిరోగోనో ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు. ——

తూర్పు బెంగాల్‌లో వరదల స్థితి

ఢాకా, సెప్టెంబర్ 9

తూర్పుబెంగాల్‌లో వరదల ఉధృతం తగ్గుతున్నది. వరదలవల్ల మునిగిపోయిన ప్రాంతాలన్నీ ఇప్పుడిప్పుడే తేరుకొంటున్నవి. కొన్ని జిల్లాలలో వరదల నీరు పూర్తిగా తగ్గిపోయినది.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

ఆదివారం, సెప్టెంబర్ 11

ఉ॥ 6-50 * సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 (తె. వా.), 7-15 సంగీత పాఠము, 7-30 గీతావళి, 7-45 సరళ సంగీత్ (ఎ.భ), 8-00 (ఆం. వా.), 8-15 (హిం. వా.), 8-30 ఖయాల్, 8-45 గ్యాసీ, బృందం, 8-55 ప్రకటనివేదిక (పంచవర్షప్రణాళిక) (హిందీ), 9-00 ఆహోఁఆచ్చో-పిల్లల కార్యక్రమము, 9 45 బాలమనోరమ, విప్రతుడు (పళనూరుర చరిత్ర) సీరియల్ నాటిక, కళాతపస్వి, సుశరీర నిర్మాణము, నోరు, పళ్ళు, ప్రసంగము, పాట కథ, తపాలపెట్టి, బాలగోష్ఠి, 10-30 *ప్రసార సమాప్తి.

మ॥ 12-30 * ఆకాశవాణి (ఎ.భ), 12-50 (ఉ. వా.), 1-00 ఖయాల్, 1-15 గ్యాసీ, బృందం: భజన్, 1-30 యుగళగానం, 1-50 (తె. వా.), 2-00 *ప్రసారసమాప్తి.

సా॥ 5-30 * ఖయాల్, 5-45 గ్యాసీ, బృందం: భజన్, 6-00 మరాటీలో కార్యక్రమము, 6-30 మధుగీత్ (భ), 6-50 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ గీతావళి, 7-00 (తె. వా.), 7-15 గ్రామసీమ, పశువ్యాధులు; పీరసవ్యాధులు, ప్రసంగము, నివణివీధి, విశేషాలు, 7-45 (క. వా.), 8-00 మన పద్మల విధానము: రాష్ట్ర, స్థానిక పద్మలు, ప్రసంగము, బి.ఎ.అవధాని, 8-15 తె.పుష్ప, 8-30 ఢిల్లీనుండి ఇంగ్లీషు ప్రసంగం, 8—45 తె. పుష్ప, 9-00 (ఆం.వా.), 9-15 (ఉ. వా.), 9-30 'రసమయి' తిరువతి వెంకట కవులచాటు కవిత ప్రసంగము డాక్టర్ పి-వి- రమణయ్య, 9-45 తె- పుష్ప, 10-30 *ప్రసార సమాప్తి-

——

చావర్లాటు కళాశాల తెనుగు సారస్వతసమితికి 1955- 56 సంవత్సరముకరకు దిగువపేర్కొనినవారు ఎన్నుకోబడిరి. అధ్యక్షులు వి. సూరారెడ్డి ఉపాధ్యక్షులు కొండా వాన్నంతరెడ్డి, కార్యదర్శి కె. రాఘవ జానాయణ శాస్త్రి, సహాయకార్యదర్శి జి. నారాయణరావు.

జి. రఘునాథ్‌మల్ బ్యాంకు లిమిటెడ్

హైద్రాబాదు రాష్ట్రములోకెల్ల పురాతన సంస్థ

అన్నివిధముల బ్యాంకింగ్‌లో శ్రేష్ఠమైన సర్వీస్ సదుపాయము లిచ్చును.

ప్రయాణ సదుపాయములన్నిశాఖ,

రైలు, ఓడ లేక విమానముల మీద

ప్రయాణముచేయుటకు మీకు

అన్ని ఏర్పాటులుచేయుటకు సంసిద్ధులు.

ఆబిడ్ రోడ్, (Saba.) హైద్రాబాదు.

కొలది ప్రతులే యున్నవి.

"ఆకలి" అనువవల

శ్రీ భవానీ భట్టాచార్యచే ఇంగ్లీషులో వ్రాయబడిన "సోమెని హంగర్స్" ను నవలకు అనువాదము. దీనిలో బంగదేశపు కరువు విషయములు చక్కగా వర్ణింపబడినవి.

నగము ధర ఒక రూపాయి కే. వర్తకులకు మంచి కమీషన్ యివ్వబడును.

మేనేజరు

గోలకొండ పత్రిక.

నేటి రాత్రి నేటి రాత్రి

విఠల్ ప్రొడక్షన్స్ వారి

'కన్యాదానం'

తా॥ శాంతారావు, సి. యస్. ఆర్. రాజనాల,

రహత్‌మహల్ ముషీరాబాదు.

నేడు 3 ఆటలు:— 2-30, 6-0, 9-30 గం॥

హౌస్ ఫుల్ కలెక్షన్స్ రిలీజ్.

కేంద్ర చేనేత సహకార సంఘం

వరంగల్ సంఘ సూచనలు

వరంగల్, సెప్టెం 8

వరంగల్ చేనేత సహకార సంఘం వారు కేంద్ర సంఘమునకు ఈ దినమున తీర్మానములు పంపినట్లు తెలియవస్తున్నది.

(1) కేంద్ర సంఘముతో జాయింటులో చ్యాపారము చేయుచున్న ప్రాథమిక సంఘముల ప్రతినిధులను బోర్డు సభ్యులుగా తీసికొనకూడదు. ఈ మహాసభ అట్టి సభ్యుల ఎన్నికను రద్దు పరచుచు వారి స్థానములో బోర్డు సభ్యులను సూచనముగా ఎన్నుకోవలెను.

(2) జిల్లా కేంద్రములకొరకు కేంద్ర సంఘము రు. 3 లక్షలు ప్రభుత్వమునుండి తీసుకొనియున్నది. ఈధనమును ది. 27—2-55 నాటి మహాసభా తీర్మానానుసారముగా మహాసభ నిర్ణయించుటకు వెంటనే పూనుకొనవలయును.

(3) మహాసభ ప్రత్యేక సమావేశమును నియమించుటకు ప్రధానకారణమైన ది. 27—2-55 నాటి తీర్మాన రిజిస్ట్రేషన్ పూర్తిచేయించుటకు, సహకారశాఖవారిచే పెట్టు, అప్లయింగ్ చేయించుట అత్యవసరము. అందుకై కేంద్ర సంఘ కార్యవర్గము ఇకనైనా సత్వరదర్శ గైకొనవలెను.

సకరు తీర్మానములకు కేంద్ర సంఘము యీ విధంగా సమాధానమిచ్చినట్లు తెలియవచ్చినది:

(1) "వరంగల్ చేనేత సహకార సంఘమునుండి వచ్చిన మొదటి తీర్మానం విషయములో గత మహాసభలో దర్పించబడినది. అధికారం కలిగియున్నది. జాయింటు రిజిస్ట్రారుగారు దీనికి వ్యతిరేకంగా జాబు జారీచేశారు. మరియు దీనిపై ఓటు తీసుకోబడ్డది. ఓటులో యీ విషయంత్రోసివేయబడ్డది. కావున మహాసభలో ప్రవేశ పెట్టవలసిన సమస్య రాదు."

(2) "రెండవ తీర్మానం విషయంలో యిది అమలు జరుగుచున్నది. మాంధ్యశాలంవల్ల కూడా రెండవ జాగ్రత్త అవలంబించబడినది. సూచన విషయం కానందున, మహాసభలో ప్రవేశపెట్టవలసిన అవసరం లేదు.

(3) "మూడవ తీర్మానంవిషయంలో, ఇది మహాసభలో ప్రవేశపెట్టవలసిన తీర్మానం కాదు. అది యింతవరకే పూర్తి అయినది. కావున మహాసభలో ప్రవేశ పెట్ట నవసరంలేదు."

వరంగల్ చేనేత సహకార సంఘం వారు కేంద్ర చేనేత సహకార సంఘ వ్యవహారాలను చక్కబరచుటకై గావిస్తున్న ప్రయత్నాలన్నింటిని కేంద్ర సంఘం యేవిధంగా త్రోసివేస్తున్నదో పై వివరాలవల్ల వ్యక్తం కాగలదు.

(మా ప్రత్యేక విలేఖరి)

బారముల్లాలో అగ్నిప్రమాదం

ఏబది ఇండ్లు దగ్ధం

శ్రీనగర్, సెప్టెం 8

ఇక్కడికి 32 మైళ్ళ దూరంలోగల బారముల పట్టణంలో అగ్నిప్రమాదం వల్ల 50 ఇండ్లు దగ్ధమైనవి. అగ్నిప్రమాదవార్త అందగానే ఇక్కడినుండి పౌర మరియు సైనిక అధికారులు అగ్ని నిర్వాపకదళాలు వెళ్ళినవి. ఐదు గంటలు పోరాడిన తర్వాత అగ్ని నిర్వాపకదళాలు మంటల చల్లార్చినవి.

ఒక ఇంటి వంటగదినుండి ఈనష్టరసల్కొన్నదని పరిసరపు ఇండ్లకు వ్యాపించినదని చెప్పబడు కున్నది. భారతసైనిక దళాలవారు మంటలు అర్పుటకై విశేష కృషిచేశారు.

గోవన్ జాతీయుల నిరుత్సాహం

బొంబాయి, సెప్టెం 8

ప్రభుత్వము భారతీయ సత్యాగ్రహులు గోవాలో ప్రవేశించకుండా చర్యలు తీసుకొనబోతున్నందున ఇక్కడ గోవన్ జాతీయ వాదులలో అసంతృప్తి అధికమవుతున్నది. ప్రభుత్వము ఇంకా ఈ సందర్భంలో స్పష్టంగా ఎట్టిఆజ్ఞలు ఇవ్వలేదు.

.....

కళావెంకట్రావు

కర్నూలు, సెప్టెం 8

ఆంధ్ర ప్లానింగ్ మరియు రిక్రియేషన్ మంత్రి కళావెంకటరావు మొన్న ఆకస్మాత్తుగా జబ్బుపడినారు. కొద్దిపాటి జ్వరంగూడా తగులుతున్నది. ఢిల్లీనుండి వచ్చినతర్వాత వీరు ఒకరోజు సైకిలు తొక్కటానికు బాజరయినారు. సాయంకాలానికి తగ్గుజ్వరంతగిలినది.

5వ రాష్ట్రీయ పెరిక మహాసభ

పెరుకబడినవారి అభివృద్ధికి ఇతరులు తోడ్పడాలని డాక్టర్ చెన్నారెడ్డిగారి ప్రసంగం

వరంగల్, సెప్టెం 9

వ్యవసాయ మరియు పునరావాస శాఖామంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి 'హుయిద్రాబాద్ రాష్ట్ర పెరిక జనసంఘ ఐదవ మహాసభలో రెండవ రోజు పాల్గొన్నారు. ఈ మహాసభ బి. రఘువీరయ్య అధ్యక్షతన జరిగినది వరదా మిల్సులో.

డాక్టర్ చెన్నారెడ్డిగారు తమప్రసంగంలో ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి అభివృద్ధికి అవకాశాలు ఉండాలని విద్యా కదిలర సౌకర్యాలుగల కొందరు అదృష్టవంతులు మిగతా ప్రజలకు లభించవలసిన సౌకర్యాలవారికి దొరకకుండా కాము అనుభవించగూడదని, అధికంగా వెనుకబడిఉన్న సామాన్య ప్రజానీకంకొరకు అందరు కృషి చేయవలసిన సమయం ఇది అని తెలిపారు.

"భారతదేశం సామూహికంగా అభివృద్ధిని పొందవలసిఉన్నది కావున, వెనుకబడినవారి అభివృద్ధికిఅధిక ప్రాధాన్యం ఇవ్వవలెను. ఒకరు వెనుకబడి ఉండటమనేది కూడనిది. బలహీనమైన భాగికిని జాగుచేసినదే మొత్తంగొలుకు బలంగాఉంటుంది, లేనిచో అది అక్కడ తెగిపోతుంది. వివిధ వెనుకబడిన తరగతుల సంస్థలు దళితప్రజల అభివృద్ధికై బాగా కృషి చేయుచున్నవి. వెనుకబడిన ప్రజలలో ఇంకా జాగృతిని అధికం చేయవలెను."

ఇంకా ఈసమావేశంలోహుయిద్రాబాద్ వెనుకబడిన తరగతుల సంఘ ఉపాధ్యక్షులు శ్రీయుత సామాజ్య లక్ష్మి, సుదర్శనం, జి. ఆర్. వర్మ మొదలగువారు ప్రసంగించారు. సంఘ ప్రధానకార్యదర్శి వార్షిక నివేదికను చదివి వినిపించారు.

పెరికసంఘీయుల వివిధ సమస్యలపై ఎనమిది తీర్మానాలు ఆమోదింపబడినవి. ఈ తీర్మానములందు విద్య మరియు ఉద్యోగ సదుపాయాలు ఐదు ఇరు భూముల మంజూరుచేయుట రెండవ పంచవర్షప్రణాళికలో గోదావరి లోయ ప్రాజెక్టుకు చేర్చుట, హాస్టళ్ళ ఏర్పాటు, భూదానమనిలి వారు సేకరించిన భూములనుండి భూములఅలాట్‌మెంట్ మున్నగునవికోరబడినవి. మహాసభ సందర్భంలో జరుపబడిన వివిధ ఆటలపోటీలలో గెలచినవారికి మధ్యప్రదేశ్‌నుండివచ్చిన మహిళా కార్యకర్త శ్రీయుత ఆశోకబాయి గోవిందార్ బహుమతుల పంచిపెట్టినది. ఈ మహాసభకు నాలుగు వందలమంది డెలిగేట్లు 25 వందల ప్రేక్షకులు హాజరయినారు.

ఈఐదవ పెరికమహాసభకుముఖ్యమంత్రి అఖిల భారత పెరిక మహాసభఅధ్యక్షులు కె.వెంకటస్వామిగారు సెప్టెంబర్ నాల్గవ తేదీన శ్రీకారంభోత్సవం చేశారు. మహాసభ అధ్యక్షులు రఘువీరయ్య, కె. వెంకటస్వామిగారలు ఐదుజతల ఎడ్లకట్టబడిన బండిలో ఊరేగింపబడినారు. ఈమహాసభకు రెవెన్యూమంత్రి కె. వి. రంగారెడ్డి వ్యవసాయశాఖ ఉపమంత్రిఅరిగె రామస్వామి, బొజ్జం నరసింహులు తదితరులు హాజరయినారు.

కేంద్ర కమ్యూనికేషన్సుమంత్రిజగజీవన్‌రామ్ భారతఉపాధ్యక్షులు డా॥ రాధాకృష్ణన్ మధ్యప్రదేశ్ గవర్నర్ పట్టాభిసీతారామయ్య కాకాసాహెబ్ కలేల్కర్ ఉపమంత్రి శంకర్ దేవ్ మరికొందరినుండి మహాసభ విజయాన్ని కోరుతూ సందేశాలు అందినవి.

డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు తమ సందేశంలో ఇలా తెలిపారు. 'ఆంధ్రులలో పెరికలు ప్రముఖ వర్గము. గోదావరి విశాఖజిల్లాలలో ఈవర్గీయులందు పలువురు సమర్థులైన వారు జన్మించారు. సంఘంలో అభివృద్ధిలో ఉన్నవారు వెనుకబడిన వారిని ముందుకు తెచ్చుటకు అభివృద్ధి పరచుటకు కృషిచేయుట అవసరమైఉన్నది."

శ్రీ కలేల్కర్ తమ సందేశంలో పేనిక్ విక్యయే వాస్తవమైన విప్లవాన్ని సంఘంలో తెచ్చి సమానత్వాన్ని నెలకొల్పగలదని సంకుచిత మనస్తత్వంగల రాజకీయవేత్తలు పూర్తిజాతికి నష్టం కలిగించకుండా చూడాలని అన్నారు.

(ఎ-ఎన్-ఎస్)

——

కరీంనగర్ గుమాస్తా సంఘం ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఆక్టుమన సరించి రిజిస్టరుచేయబడినది. దీనిఅధ్యక్షులు పి. వీరేశం కార్యదర్శి వి. అనంతరాములు.

విద్యార్థుల మనస్తత్వం

సృజనాత్మకంగా ఉండాలని హోంమంత్రి బిందూ

హైద్రాబాద్, సెప్టెం 9

నిజాం కళాశాల మరాటీ విద్యార్థుల సంఘానికి నిన్న హోం మంత్రి శ్రీ-జి బిందూ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ బిందూ తమ ప్రసంగంలోఇలా తెలిపారు.

భారత దేశంలో మనము ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని నిర్వరచుకొన్నాము. ఈ వ్యవస్థలో ప్రతిపౌరునికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కలవు. కాని పౌరులు ప్రజాస్వామిక సాంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరించరాదు. విద్యార్థులు నత్యాహింసలను అలవరచుకోవాలి. ఎప్పుడూ ఇతరులలో తప్పుల వెదకే మనస్తత్వాన్ని వదలాలి. విద్యార్థులందు క్రమశిక్షణ పెరుగవలసి ఉన్నది. అదర్శాలు ఉన్నతంగా ఉండాలి. కొంతమంది విద్యార్థులు పరీక్షలలో ఏదో విధంగా కాము పాస్ కావడమే లక్ష్యంగా పని చేస్తూ ఉంటారు. ఒక వేళ్ళ కృషియిన తప్పిపోయిన విద్యార్థుల సంఘాలు లాంటివి ఏర్పరచడంలో మనతీయరు. అందోళన చేస్తుంటారు. విద్యార్థులు తమ శక్తుల విధ్వంసక కార్యకలాపాలపై వినియోగింపగూడదు. తమకు ఏమైనా ఇబ్బందులుంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. విద్యార్థులు తమ సృజనాత్మకశక్తిని అభివృద్ధి పరచుకోవాలి, జీవితంలో విజయాన్ని సంపాదించాలి. (ఎ ఎన్.ఎస్)

వరదబాధితులకు రాష్ట్రపతి సానుభూతి

కటక్, సెప్టెం 9

ఒరిస్సా రాష్ట్రంలో వరదల పాలయిన ప్రజలకు భారతాధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్ తమ సానుభూతిని అందచేశారు.

రాష్ట్ర గవర్నర్‌కు పంపినటంతి లో గ్రామంలో వరదలవల్ల ఒరిస్సాలో చాలా నష్టం కలిగినదని ప్రజలుఎక్కువ ఇబ్బందులకు గురిఅయినారని తాము విన్నట్లు ప్రస్తావిస్తూ తమ సానుభూతిని వరద బాధిత కుటుంబాలకు అందచేయవలసినదిగా కోరారు.

(యు.పి.ఐ.)

అదృష్టంపై విశ్వాసం లేదు

గోపాల్ రావు ఎక్బోటే ప్రకటన

హుయిద్రాబాద్, సెప్టెంబర్ 9

స్థానిక స్వపరిపాలనామంత్రి గోపాల్‌రావు ఎక్బోటేకు అదృష్టంలో విశ్వాసంలేదు.

అసెంబ్లీలో పి-డి-ఎఫ్ సభ్యుడు కె. వెంకటరామారావు అభ్యర్థుల ఎన్నిక అదృష్టంపైకూడా ఆధారపడి ఉంటుందని అనగా శ్రీ ఎక్బోటేకష్టించినదేయనంలోనే నేను నమ్ముతాను కాని అదృష్టంఅంటూ ఒకటి ఉంటుందంటే నమ్మను అని అన్నారు.

(యు-పి-ఐ)

——

సికింద్రాబాద్ నగర మేయర్ ఎ. రంగనాయకులు రేపు ఉదయం పదిగంటలకు నెహ్రూనగర్‌లోని కార్పొరేషన్ హాలులో ప్రెస్ కాన్ఫరెన్సు జరుపుతారు. వీరుఖైరతాబాద్ స్థానిక సంస్థల ఫెడరేషన్ ఆహ్వానమేరకు అధ్యక్షులు ఈ ఫెడరేషన్ రెండవ వార్షిక సమావేశం ఈనెలలో జరుగనున్నది.

నేటి రాత్రి నేటి రాత్రి

సంతోషి వారి

'హాహాహాహాహాహా'

తా॥ రంజన, రాధాకృష్ణ, మీర్జాముష్రఫ్,

రాయల్ మినర్వా క్రిష్ణ

హైద్రాబాదు: సికింద్రాబాదు, హైద్రాబాదు.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9 30, గం॥

మరియు విజయా టాకీస్ హనుమకొండ.

7 వ ప్రఖ్యాత వారము.

ఇంపైనపాటలు, సొంపైననృత్యములతో నిండిన చిత్రము.

ఫిలిమ్‌స్థాన్ వారి

"మునీంజీ"

తా॥ నళినిజయవంత్, దేవానంద్, నిరుపరాయ్, ప్రాణ్.

దర్శకత్వము:- సుబోధ్ ముఖర్జి.

Trupix. అశోక్ హైద్రాబాద్.

6 వ సంయుక్త వారం

సాధనా వారి

'సంతానం' తెలుగు

తారలు:- సావిత్రి, నాగేశ్వరరావు, యస్.వి. రంగారావు,

సాగర్ రాజేశ్వర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్

హైద్రాబాద్ శాఖ ప్రారంభోత్సవం

హయిద్రాబాద్, సెప్టెంబర్ 9

బెంగ్లూర్‌లోని హిందుస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ జె. ఎమ్. శ్రీనగేశ్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ హయిద్రాబాద్ శాఖకు ఖైరతాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ బిల్డింగులో సెప్టెంబర్ 12 వ తేదీ సాయంత్రం 5-15 నిముషాలకు ప్రారంభోత్సవం చేస్తారు. అమెరికన్ ఎంబసీ టెక్నికల్ కోఆపరేషన్ మిషన్ మేనేజిమెంట్ కన్సల్టెంట్ జె. ఎల్. మోరిస్సేగూడా ఈ సమావేశంలో ప్రసంగిస్తారు. 13వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ఇక్కడనే "కార్మికుల లాభాలలో భాగం పంచుకోవుట" అను అంశంపై మాట్లాడుతారు. సెప్టెంబర్ 12 వ తేదీ పగలు 4-30 నిముషాలకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో విందు జరుగగలదు. (ఎ.ఎన్.ఎస్.)

హంగెరి సైన్యం తగ్గింపు

వియన్నా, సెప్టెం 9

ఈ సంవత్సరాంతం లోగా సైనికులాన్ని 20 శాతం తగ్గించుటకు హంగెరి ప్రభుత్వం నిర్ణయించినదని బుడాపెస్టు రేడియో ప్రకటించినది.

హైద్రాబాద్ జిల్లాలో 850 ఎకరాల సేకరణ

శ్రీయుతులు బాల్‌చంద్ శ్రీనివాసరావు లోకేశ్వర్ గారలచే

హైద్రాబాద్ సెప్టెం 9

భూదాన యజ్ఞసమితి కార్యకర్తలు బాల్‌చంద్ శ్రీనివాసరావు లోకేశ్వర్ గారలు హైద్రాబాద్ జిల్లాలో గత నెల తొమ్మిదవ తేదీన పదయాత్రను ప్రారంభించి 850 ఎకరముల భూమిని సేకరించారు.

వీరిద్దరూ ఒక నమస్తి ప్రకటనలో భూదాన ఉద్యమం ప్రజలను అధికముగా ఆకర్షిస్తున్నదని, యాభై వేల గ్రామపు కుంకి నారాయణ అను అతను తనకుగల సర్వస్వమును ఒకటి న్నర ఎకరాలభూమిని సమితికి ఇచ్చారని, కమ్యూనిస్టులకు బలియ కేంద్రమని భావింపబడే ఆరుట్లలో పలువురు కమ్యూనిస్టులు భూదానమును చేశారని తెలుపుకున్నారు.

భూదాన ఉద్యమం విజయవంతమవుతున్నది. ఇకముందు ఎట్టిలాన నాలు అవసరం లేకుండానే భూదానమును స్వయం పరిష్కరించి వచ్చునని అభిప్రాయాన్ని వీరు ప్రకటించారు.

(ఎ-ఎన్-ఎస్)

మోసపు కేసులో మునిసిపల్ అధ్యక్షుడు

నాగర్‌కర్నూలుకు చెందిన శ్రీ నారాయణగౌడ

హయిద్రాబాద్, సెప్టెం 9

ఒక మోసపుకేసులో చిక్కుకొన్న నాగర్‌కర్నూలు పట్టణ మునిసిపల్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. నారాయణ గౌడను అతనికోరికపై రెండవ నగర మేజిస్ట్రేట్ శ్రీ మహ్మద్ దౌలత్ ఖాన్ బెయిలుపై విడుదల చేశారు.

నగరపోలీసు సి-ఐ-డి సమర్పించిన తొలినివేదిక ప్రకారం శ్రీ గౌడ అలిపిరోడ్‌లోని మునిసిపల్ కంపెనీ మేనేజర్ శ్రీ బి.రంగయ్యకు ఒక మోటారు లారీని అమ్మాడు. ఈ లారీ శ్రీ గౌడ మైనర్ కుమారుడు శ్రీ మోహన్ బాబు పేర రిజిస్టరు చేయబడింది. ఒక శిథిల పూర్వకమైన బాండును పూర్తి చేయడంతో ఈ మార్పిడి 1955 మే 19 వ తేదీన పూర్తి అయినది. కాని మరునాడు శ్రీ గౌడ శ్రీ రంగయ్యతో మరో ఒడంబడికను కుదుర్చుకొన్నాడు. దీని ప్రకారం శ్రీ గౌడ నెలకు రు. 500 కిరాయి యిచ్చి లారీని నడుపుతాడు. దీనికి ఆమోదంతో శ్రీ రంగయ్య శ్రీ గౌడకు లారీని యిచ్చారు.

శ్రీ గౌడ మహబూబ్‌నగర్ డి-ఎస్-పికి ఒక అర్జీ చేస్తూ తాను రిజిస్ట్రేషన్ పుస్తకాన్ని పోగొట్టుకొన్నానని ఒక డూప్లికేటు యివ్వాల్సిందని కోరాడు. 1955 జూలై 13వ తేదీన డుప్లికేటు రిజిస్ట్రేషన్ పుస్తకం ఇవ్వబడింది. ఆ తరువాత హక్కు కాలస్వామి మరియు సర్వసంపులు అనే వారికి రు. 16,000లకు ఈ లారీ అమ్మబడింది. ఈ విషయం శ్రీ రంగయ్యకు తెలియదు. శ్రీ రంగయ్య తరువాత ఈ విషయం తెలుసుకొని పోలీసులకు నివేదించాడు. సి-ఐ-డి దర్యాప్తు అనంతరం కోర్టులో సెక్షన్ 420, 408 (ఐ-పి-సి) క్రింద శ్రీ గౌడపై నివేదికను సమర్పించాడు.

ఎఫ్-ఐ-ఆర్ ప్రకారం చేయబడిన నెంబరు శ్రీ గౌడ మేజిస్ట్రేట్ ముందు హాజరై బెయిలుపై పొందాడు.

పోలీసులు సెప్టెంబర్ 14 వ తేదీన శ్రీ గౌడకు వ్యతిరేకంగా దాఖలాను ప్రచురిస్తారు. (ఎ-ఎన్-ఎస్)

పి. ఎస్. పి. తిరుగుబాటు సభ్యులు

మనము మార్చుకొంటే సంస్థలో చేరవచ్చునని భాయ్ రామమూర్తి

హయిద్రాబాద్, సెప్టెం 9

హయిద్రాబాద్ రాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ కార్యాలయ అధ్యక్షులు రామమూర్తి నాయుడు పి-ఎస్-పి లోని తిరుగుబాటు సభ్యులు తమ ప్రవర్తనను మార్చుకొనే పక్షంలో తిరిగి పి-ఎస్-పి లో చేరి, భారతదేశమందు సోషలిస్టు ఉద్యమ అభివృద్ధికి కృషి చేయవచ్చునని తెలుపుకున్నారు.

సంస్థనుండి విడిపోదలుస్తున్న వారు దాని పేరుపై పోటీ పడకూడదనూడకని సోషలిస్టు ఉద్యమానికి భంగం కలిగించరాదని కోరారు. (ఎ-ఎన్-ఎస్)

వై. ఎం. సి. ఏ శత వార్షికోత్సవాలు

10 నుండి 14 వ తేదీవరకు

హయిద్రాబాద్, సెప్టెం 9

వై-ఎం-సి-ఏ హయిద్రాబాద్ శాఖ శతవార్షికోత్సవాలు సెప్టెంబరు 10 వ తేదీనుండి 14వ తేదీవరకు జరుగును.

11వ తేదీన వై-ఎం-సి-ఏ హాలులో సాయంత్రం 4-30 గంటలకు కళాబృందప్రదర్శనమగును- ఇంగ్లీషులో వక్తృత్వ పోటీ 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటలనుండి 6-30గంటలవరకు జరుగును. ప్రవేశ రుసుం 8అణాలు- పాఠశాలలు కళాశాలల విద్యార్థులంతా యిందు పాల్గొనవచ్చును-

11, 12, 13, 14 తేదీలలో వివిధ ఆటలపోటీలు జరుగును.

సెప్టెంబరు 14 సాయంత్రం ఆరు గంటలకు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి అధ్యక్షతన సమావేశం జరుగును- పబ్లిక్ వర్క్సుమంత్రి డా॥ మేల్కోటే, ఆలిండియా రేడియో హైద్రాబాద్ స్టేషన్ డైరెక్టర్ శ్రీ ఎం-పి- రాజగోపాల్ ప్రసంగిస్తారు- రాత్రి 8 గంటలకు విందు, 9-15 గంటలకు నృత్య కార్యక్రమంతోటాటా

వి.వి. కళాశాల తెలుగు సంఘం

శ్రీ దివాకర్ల వెంకటావధాని గారిచే ప్రారంభోత్సవం

హైద్రాబాద్, సెప్టెం 9

వివేక వర్ధినీ కళాశాల తెలుగు సంఘానికి ఇటీవల శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు ప్రారంభోత్సవం చేశారు. సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ. లక్ష్మణశాస్త్రి ఈ సంఘ వార్షికోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించారు. లక్ష్మణశాస్త్రిగారు తమ ప్రసంగంలో విద్యార్థులకు కల్పించబడుతున్న అవకాశాలను సద్వినియోగించుకోవాలని సంస్కృతాన్ని అంతా నేర్చుకోవాలని కోరారు.

మహబూబ్ కళాశాల లెక్చరర్ సి. నారాయణరెడ్డిగారు తమ నాగార్జున సాగర కావ్యాన్ని చదివి, వివరించారు. తెలుగుసంఘ కార్యదర్శి రాధాకృష్ణ మూర్తి కృతజ్ఞతాభి వందనములతో సమావేశం ముగిసినది.

(ఎ.ఎన్.ఎస్.)

యావజ్జీవ ఖైదుశిక్ష ఖాయం

కంకనాలవల్లి హత్యకేసులో

హయిద్రాబాద్, సెప్టెం 9

న్యాయమూర్తులు డా॥ నయూదత్ అలీఖాన్, ఎ. శ్రీ ని వాసాచారిలతో కూడిన హయిద్రాబాద్ హైకోర్టు ధర్మాసనం నేడు కూసీసీరంపై నంగా రెడ్డి హత్యకు సంబంధించి యావజ్జీవ ఖైదు శిక్ష విధింపబడిన చెన్నారెడ్డి అను వారి శిక్షను ఖాయపరచి అతని సోదరుడు నారాయణరెడ్డి యావజ్జీవ ఖైదు శిక్షను రద్దుచేసినది.

ఈ సోదరులిద్దరూ 1954 ఆగస్టు 14వ తేదీన మెదక్ జిల్లా జహీరాబాద్ తాలూకా కంకనాలవల్లి గ్రామంలోని పొలంలో కండక్టరు నరసిని హత్య చేసినట్లు ఈ కేసులో అభియోగం చేయబడింది. చెన్నారెడ్డికి కండక్టు భార్యతో అక్రమ సంబంధమున్నదని ఆరోపించబడింది. ఒకరోజున కండక్టు ఇంటికి వచ్చేసరికి తన భార్య చెన్నారెడ్డి కలసివుండటం చూసి బరిశెతో పొడిచాడు.

చెన్నారెడ్డి దోషిగా నంచేసి రహితంగా నిరూపించబడినందున, నారాయణరెడ్డి విషయం సందేహంగా ఉండి పోయినందున అతనిని విడుదల చేస్తున్నామని న్యాయమూర్తులు తీర్పు నిచ్చారు.

కిర్కీ ఫ్యాక్టరీ పనివారల సమ్మె

సెప్టెంబరు 23న ఇరువురు పనివారిని తొలగించడం

పూనా, సెప్టెం 9

కిర్కీ వద్దగల మందుగుండు కర్మాగారానికి చెందిన సుమారు 15 వేల మంది కార్మికులు తమ యూనియన్ కార్మికులిద్దరికి ఉద్వాసనచెబుతూనోటీసులు జారీచేసినందునకు నిరసనగా సెప్టెంబరు 23వ తేదీన సమ్మెచేస్తారు.

ఈ నోటీసులిచ్చిన అధికారులతో చలించిగా కార్మికసంఘ కార్యవర్గం కర్మాగార అధికారులతో కోరినా యింతవరకు ఎట్టి సమాధానమూ రాలేదు. అధికారులు ఆ యిద్దరి తీవ్రనుండితొలగించడానికి ఎట్టి కారణాలనుకూడ తెలుపలేదు.

వెండి బంగారు ధరలు

వ. యు. శాల రాఘవులు గారి దంత్రయ్య దుకాణం సిద్ధంబరుబజార్ హైద.

టెలిఫోన్ నెం. 4890

హైద్రాబాద్, సెప్టెంబర్ 9

బంగారము- (మూస)	1తులా॥	94- 6-0
ఆభరణపు		94-10-0
నవరత్న-		61-12-0
వెండి-	100 తులా॥	163-8-0
చిల్లర	1 తులా॥	1-10-6

సివేరు ఆవేరినదుల పొంగు

కడప, సెప్టెంబర్ 9

ఒరిస్సా ఉత్తరప్రదేశాలలో ముఖ్యమైన స్థలం మొట్టు ఇక్కడనే నీ నేత ఆవేరి నదులు సంగమిస్తాయి. వరదవల్ల మునిగిపోగల ప్రమాదం పొంచినది. ఇక్కడి ప్రజలు భద్రతా ప్రాంతాలకు మార్చబడుతున్నారు.

(యు-పి-ఐ)

గ్రామ వార్తలు

గాయిరాన్ కొరకు రైతుల ఆందోళన

కడపెల్లి, సెప్టెం 6

కడపెల్లి లో భూదానమితి తరఫున రెండు మూడు సంవత్సరముల క్రిందట గాయిరాన్ భూములు సేద్యముకు యిచ్చివుండిరి. గాయిరాన్ యీ గ్రామములో 890 ఎకరములు శిక్షప్రకారం పుండవని పున్నది. అట్టిదేమి ఆయకట్టు భూములు గాయిరాన్, పోరంబోకు భూములు సేద్యమునకు యివ్వబడినవి. ఇటీవల భూదానయజ్ఞమునకు సర్కారు వారు యేర్పాటు చేసిన కమిటివారు యీ భూములను పట్టాలకు యిచ్చేవిషయము ఆలోచించుటకు రాగా గ్రామరైతులు తమకు గాయిరాన్ శిక్షప్రకారము పుండలేదనియు, పశువులు నిలుచుటకు కూడ స్థలములేదనియు చెప్పుకొనుటం దున కడపెల్లి తాలూకా తహశీలు దారుగారు, భూదానకమిటివారు శ్రీ భూపతిరావుగారు, శ్రీ నరేంద్రరెడ్డి గారు, 2, 3 తేదీలలో సేద్యముచేయుచున్న గాయిరాన్ భూములను, నిల్వవున్న గాయిరాన్, పోరంబోకు భూములను చూచినారు.

ఈ గ్రామ హరిజనులు తమకు వారు అరకల పనికిరాని భూములు కొద్దిగా యిచ్చి మంచి భూములు యితరులకు యిచ్చినారని చెప్పుకొనుచున్నారు. కమిటివారు సుమారు ఎకరముల సేద్య భూమికి 10 ఎకరములు గాయిరాన్ పదిలిచ్చేటి దుడల పట్టాలకు హరిజనులకుగాని, చెప్పబడిన జాకులవారికిగాని, భూములు లేనివారికిగాని యిచ్చుటకు బహుకొద్ది భూమి మిగులును.

ఇట్టివంక్షిణులే ప్రతి గ్రామములో వున్నట్లు తెలియుచున్నది.

మెటుపల్లి వ్యాపారసంఘం

మెటుపల్లి, సెప్టెంబర్ 5

మెటుపల్లి వ్యాపారసంఘసభ్యులందరు శ్రీ దొంతుల చిన్నయ్యగారిఅధ్యక్షతన శ్రీ వరలేశ్వర దేవాలయములో నిన్న సమావేశమై నూతన కార్యవర్గ మేర్పరచిరి.

అధ్యక్షులు: శ్రీ బిలమంతుల రాంకిష్టయ్య, కార్యదర్శి శ్రీ పొంపట్టిబద్దిరాజం, కోశాధికారి శ్రీ మంత్రి భూమయ్య. సభ్యులు, శ్రీ ద్యావరశెట్టి నర్సయ్య, మూడాన్ రాంకిష్టయ్య, పెంబ్రగంగారాం, దొంతులచిన్నయ్య, పటుపారి లక్ష్మీరాం, పల్లెం నర్సింలు, నకినం వెంకయ్య, ఆరెనర్సింలుగారలు.

టేక్మాల్ పట్టి గ్రామాలలో అధికవర్షాలు

టేక్మాల్, సెప్టెంబరు 6

అందోల్ తాలూకాలోని టేక్మాల్ పట్టి గ్రామాలలో జూలై నెలకడి తేదీనుండి, నేటివరకు ఎడతెగని అధికవర్షాలు పడి ఖరీఫుపంటలు బొత్తిగా చెడిపోయినవి.

రైతులు అప్పులు తెచ్చి కలుపులు తీసినా లాభంలేకపోయింది. అమికిన పిత్తనాలతోనహా రైతులు మునిగిపోయినారు.

ఇప్పుడు వారివద్ద కొంచెముంటే దెబ్బుతీసు, తిందామంటే ధాన్యము లేదు, పశువులకు మేదామంటే గడ్డి లేదు.

ఖరీఫుపంటలు ఇట్లునష్టమైనందులకు, అపరంటలైన మంచిగయున్నామంటే, పిత్తచేనాసకండ్లు తుడిచిపట్టుగానే యున్నవి. చెర్లకుంటలకు కండ్లు పడి ప్రమదయున్న పరి అంతా KOK పాలైపోయినది.

మిగిలిన పరిపైన రోగముసంభవించి కొంత ఎర్రగామారినది, కొంత కెల్లరోగంపడినది. కొన్ని చెర్లక్రింద అలసులు పారుచు నూర్లఎకరముల పైన కొట్టుకపోయినది. ఇప్పుడు రబ్బి పంటలకొరకు, జుపు, పుచ్చ కాయలలోదున్న సేద్యపరిచి సిద్ధంఉంచేపని యుకూడాని రేగడి భూములన్నియు చెర్లకుంటలకు కాలు మాదిరిగామారినవి.

ఈ పంట కాయలలో మిరపను, పొగాకు నార్లుపేసినకు. కాని దుక్కి సిద్ధంలేనందున వేసినచోటనే నారుపూత పూయుచున్నది.

ప్రభుత్వం చీదరైతులపైన దయ తలచి ఖుష్కి భూములకు, మాల్గుగారకము (మాఫీ) ఇచ్చి, రైతులకు ఆదరము, పశువులకు గడ్డిజాగా పేర్పాట్లు చేయుచవలసియున్నది.

(ఎ.పి)

బీదర్ జిల్లాలో క్షామపరిస్థితి

బీదర్, సెప్టెం 9

ఎడతెగని వర్షాలవలన ఖరీఫ్‌పంటధ్వంసమయినది. రబ్బీపంటకు కూడ నష్టం సంభవించినది- ఇప్పుడు కూలిపోవడంవలన చాలమంది నిరాశ్రయులయినారు. ఈ సంబంధంలో జిల్లా ప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఆర్. పి. పాటిల్ ఒక ప్రకటనచేస్తూ బీదర్ జిల్లాను కరువుప్రాంతంగా ప్రకటించి సహాయకార్యక్రమాలకు పూనుకొనవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గ్రంథాలయ పునరుద్ధరణ

లింగాలఘణపురం, సెప్టెం 7

జనగాం తాలూకా లింగాలఘణపురం గ్రామంలో సెప్టెంబరు 6వతేదీన శ్రీ జెగన్‌మోహన్‌రావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో 5-11-53 నాడు యువజన గ్రంథాలయము స్థాపించబడి కొన్ని కారణాలవలన ఆగిపోయిన దానిని పునరుద్ధరించి శాశ్వతముగా కొందరు కార్యకర్తలను ఎన్నుకొనిరి.

సులేమాన్‌గారు అధ్యక్షులు, శ్రీ చెరన్ మోహన్‌రావు గారు ఉపాధ్యక్షులు, శ్రీ. నర్సింహారావుగారు కార్యదర్శి, ఎమ్. వెంకటయ్యగారు సహాయ కార్యదర్శి, శ్రీ. శ్రీశైలం కోశాధికారి.

ఎల్లారెడ్డిగూడెం పోతన ఆంధ్రభాషా నిలయం

ఎల్లారెడ్డి గూడెం, సెప్టెం 9

అమీర్‌పేట సమీపంలోనున్న ఎల్లారెడ్డిగూడెం పోతనఆంధ్రభాషానిలయ కార్యకర్తల ఎన్నికలు సెప్టెంబరు 2వ తేదీన జరిగినవి.

అధ్యక్షులు శ్రీ ఎస్. పాండురంగనాయుడు, ఉపాధ్యక్షులు శ్రీ డి. బాలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ మహ్మద్ హుసేన్, ఉప కార్యదర్శి శ్రీ ఎమ్ గోపిశంకర్, మరియు గుర్తు సభ్యులు ఎన్నుకోబడిరి.

భూపంపకం

షాద్‌నగరం, సెప్టెంబరు 6

షాద్‌నగరం తాలూకాలోని ఎక్లాస్‌ఖాన్‌పేటలో ఆగస్టు 27 నుండి 30 తేదీలలోపల గౌ॥ రెవిన్యూమంత్రులు శ్రీ కే. వి. రంగారెడ్డిగారి ఉత్తర్వుల ప్రకారం 500 ఎకరములకంటె భూమిని హరిజనులకు, లంబాడీలకు, తెలుగు వారికి యితర దీనజనులకు పంపిణీ ప్రకారం పంచి వారి వారి స్వాధీనం చేసిరి.

టి. సి. సి. అధ్యక్షులు శ్రీ రాంచందర్ రెడ్డిగారు పటేలు తాలిక్షయ్యగారి ఆహ్వానంపై అచ్చటకు వెళ్ళిరి.

ప్రభుత్వ కార్యాలయాలలో కన్నడ భాష

ఉపయోగించాలని అభ్యర్థన

కొప్పల, సెప్టెంబర్ 9

ఎం. శివమూర్తి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ప్రభుత్వ కార్యాలయాలు మరియు కోర్టులలో కన్నడాన్ని ఉపయోగించాలని ఒక తీర్మానం ఆమోదింపబడినది.

ఇంకొక తీర్మానంలో కొప్పలలో దొంగతనాలు పెచ్చు మీరిపోతున్నాయని వీని నిరోధించుటకై గట్టి చర్యలు తీసుకొనవలసిన కోరబడినది.

ఈ సమావేశంలో వి. శంకరదు, ఎం. కె. హంపికర్, జి. వి. పిరూ, సి.సి. నజారద్ తదితరులు ప్రసంగించారు. (ఎ.ఎన్.ఎస్.)

గోవాను సత్యాగ్రహి ప్రయాణం

బొంబాయి, సెప్టెం 9

బొంబాయిలోని 80 మంది గోవన్ల సంతతివారగల యువకులు గోవాను పోర్చుగీసులు వదలి వెళ్ళాలనికోరుతూ గోవాలోని పోర్చుగీస్ గవర్నర్ జనరల్‌కు అందచేయ వారికి నర్సు యాజమిగినది. ఈ యువకులు ప్రముఖ గోవా జాతీయవాది డాక్టర్ లూనా పిసోగా అందచేయగలరు. ఇరవ అక్టోబర్ మొదటి వారంలో గోవాలో ప్రవేశిస్తారు. (యు-పి-ఐ-)

ఆల్మోరా, ఘర్‌వాల్ ప్రాంతాలు

ప్రజల సాంఘిక పరిస్థితుల విచారణ

కలకత్తా సెప్టెంబర్ 9

పురాతత్వ పరిశోధకశాఖ డైరెక్టర్ ఎన్. దత్తముజుమ్‌దార్ నాయకత్వంలో నలుగురు సభ్యులుగల ఆర్థ్యాలాజికల్ సర్వేటీము కలకత్తానుండి హరిద్వార్‌కు వెళ్ళినది. ఇక్కడినుండి ఈ పురాతత్వ పరిశోధకులు ఆల్మోరా మరియు ఘర్‌వాల్‌కు వెళ్ళగలరు- అక్కడ వీరు ఆ ప్రాంతములో నివసించే ప్రజలసాంఘిక పరిస్థితుల విచారణ చేయగలరు. వాతావరణ పరిస్థితులు అనుకూలించే పక్షంలో ఈ బృందం నరస్సు ప్రాంతం; ఇది సముద్రమట్టానికి 18 వేల అడుగుల ఎత్తున కలదు వెళ్ళి ఒకశతాబ్దంనుండి మంచు క్రింద పడివున్న శిథిలాలను పరీక్షించగలరని తెలుస్తున్నది. (ఎ-ఎన్-ఎస్-)

భారతదేశ విదేశాంగ విధానం

తటస్థమైనదని కాదని మీనన్ పునరుద్ఘాటన

బొంబాయి, సెప్టెం 9

శ్రీ పి-కె- కృష్ణమేనన్ నేడిక్కడ ఎలిఫిన్‌స్టన్ కళాశాల వజ్రోత్సవ, ఆర్థికశాఖల సమావేశములో ప్రసంగిస్తూ భారతదేశ విదేశాంగవిధానం తటస్థమైనదనడం పొరబాటనన్నారు భారతదేశానికి కృష్ణమయాణాలపై ఆధారపడియున్న స్వతంత్ర విదేశాంగ విధానంవున్నది.

శ్రీ మీనన్ ఒకప్రశ్నకు జవాబిస్తూ పోలీసు చర్యఅనేది చాల తేలిగ్గానాడబడుతున్న పదమన్నారు- పోలీసుచర్య అంటే అంతర్గత శాంతిభద్రతలను పరిపోషించడానికి తీసుకొనబడే చర్య మాత్రమేనని, విదేశాలపై దానిని ఉపయోగించరాదని ఆయనన్నారు-

అట్టి చర్యను గోవాపై తీసుకొనకపోవడానికి కారణం పోర్చుగల్‌తో యుద్ధానికి కలబడవలసి వస్తుందనే భయం కాదని, అట్టి విధానం ఇండియా విధానానికి వ్యతిరేకమని శ్రీ మీనన్ అన్నారు- "ఒకటి ఒక విధానాన్ని ప్రబోధిస్తూ, యిక్కడ మరొకవిధానాన్ని అనుసరించరాదు" అని ఆయన నన్నారు-

నర్మదానది పొంగులు

బ్రోచ్, సెప్టెంబర్ 9

నర్మదానది నిన్నటినుండి పొంగుతున్నది. అంక్లేశ్వర్ తాలూకాలోని ఏడు గ్రామాలు జలమయమైనవి. పంటలు ధ్వంసమైనవి. బ్రోచ్ పట్టణములోని పల్లపు ప్రాంతాలలో ఐదు అడుగుల నీరువచ్చినది. ప్రజలు భద్రతా స్థలాలకు చేర్చబడుతున్నారు.

(యు-పి-ఐ.)

ఆజాద్ కాశ్మీర్‌లో ప్రతి సత్యాగ్రహం

మీర్‌పూర్ కాంతికారి కమిటి కార్యదర్శి ప్రకటన

జమ్మూ, సెప్టెం 9

మీర్‌పూర్ కాంతికారి కమిటి అధ్యక్షులు రోషన్‌లాల్ కాశ్మీర్‌లో గడచిన పాకిస్థాన్ సత్యాగ్రహాన్ని ప్రారంభించే పక్షంలో ఆజాద్ కాశ్మీర్‌లో ఇందువలన సత్యాగ్రహాన్ని తాము ప్రారంభించగలమని ప్రకటించారు-

భారత యూనియన్‌లో కాశ్మీర్ విలీనకరణకై ఇప్పటికే ఎన్నో త్యాగాలు చేశాం ఇంకా అవసరమయితే త్యాగాలయినా చేయుటకు సిద్ధమే అని అన్నారు వీరు-

(యు. పి- ఐ)

గోవాను సత్యాగ్రహులు విడిచిపెట్టాలి

బొంబాయి ప్రభుత్వ కట్టుదిట్టాలు

బొంబాయి, సెప్టెం 9

భారతీయులు గోవాలో సత్యాగ్రహం చేయుటకు అనుమతించబడుదని ప్రధాని నెహ్రూ ప్రకటించిన తర్వాత బొంబాయి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వపు ఈ విధానాన్ని అనుసరించి భారతీయ సత్యాగ్రహులు గోవాలో ప్రవేశించడాన్ని పూర్తిగా నిషేధించినది.

గోవాలో భారతీయ సత్యాగ్రహులు ప్రవేశించకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నది.

(యు.పి.ఐ)

వరదబాధితులకు సహాయం

కలకత్తా, సెప్టెంబర్ 9

ఒరిస్సా రాష్ట్రంలోని కోస్తా ప్రాంతాలలో వ్యాపించిన వరదల ప్రజలకు అనేకకష్టాలకు తీసుకొనివచ్చినవి. ఇప్పటికిప్పుడే ఈ వరదలు తగ్గుముఖమైనవి. వరదలు సోకిన ప్రాంతాల ప్రజల సహాయార్థమై రోడ్డులు బిస్కెట్లు మందులు కట్టుకట్టు పంపబడుతున్నవి.

(యు- పి. ఐ)

అరేబియా రాజు డిసెంబరు

మాసంలో భారత ప్రభుత్వ ఆహ్వానంపై ఇండియా వచ్చివస్తున్నారు హైదరాబాద్ రాష్ట్రాన్ని కూడ దర్శిస్తారని తెలుస్తున్నది.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు	సెప్టెం 9
ప్రారంభం	33.56
ముగింపు	33.52

సెంట్రల్ రైల్వే

నాసిక్ వద్ద సింహస్థా జాతర

1955 సెప్టెంబరు 20 నుండి నాసిక్ వద్దజరిగే సింహస్థా జాతరకొరకు రద్దీ తగ్గించేందుకు అవసరమైనన్నిరైళ్ల ప్రత్యేక రైళ్ళుకూడా నడపవలసి వస్తుంది. మామూలు రైళ్ళకుకూడా అదనపు బోగీలు ఏర్పాటుచేయబడుతున్నాయి.

జాతరజరిగే జనంతోనం నాసిక్ నగరంలో త్రింబక్ బస్ స్టాండ్, సెంట్రల్ బస్ స్టాండులవద్ద కొత్తటికెట్ బుకింగ్ ఆఫీసులు తెరవబడగలవు. సెంట్రల్ బస్ స్టాండ్ వద్ద బుకింగ్ ఆఫీసు అన్నిరోజుల్లో అన్నివేళలయందును; త్రింబక్ బస్ స్టాండ్ వద్దది ఉదయం 8 నుండి రాత్రి 8 వరకును తెరవి ఉండగలవు. దీనికి తోడుగా నాసిక్ రోడ్ వద్ద ప్రస్తుత సరకుబుకింగ్ ఆఫీసు ఎప్పటివలె 9 నుండి 12, 2 నుండి రాత్రి 7 వరకుకాక 24 గంటలు తెరవిఉంచబడును. ఈ టికెట్ బుకింగ్ ఆఫీసులో ఇవ్వబడిన టికెట్లు ఆరోజుకాని లేదా మరుసటిరోజుగాని ఉపయోగించ వీలుంటుంది.

సెంట్రల్ రైల్వేలోని అన్నిస్టేషన్లనుండి నాసిక్ రోడ్ స్టేషన్‌కు రెండు సింగిల్ జర్నీ టికెట్లకు 1, 2, 3 తరగతులకు రిటర్న్ టికెట్లు ఇవ్వబడుతున్నాయి, సెప్టెంబర్ 30 వరకు యీ టికెట్లు ఇస్తారు. ఇచ్చినరోజు రాత్రి 12 గంటలనుండి 15 రోజులలోపల టికెట్లు తిరిగి వాడవలసి వీలుంది.

టికెట్లలో రిటర్న్ ప్రయాణానికి సంబంధించిన భాగమును విభిన్న ప్రాంతాలకుగాను వెడక, ఆరడి, దేవలాలీ మొదలగు విభిన్న చిహ్నాలు వెడక ప్రక్కన ముద్రించబడివుంటాయి. కాబట్టి ఇచ్చిన టికెట్లు ఏ రైల్లో ఎక్కాలో ప్రయాణీకులకు తెలుసుకొనుటకు రిటర్న్ ప్రయాణపు టికెట్లపైన ఉండే చిహ్నాలు ఆ యా రైళ్ళమీదకూడా అంటాయి. నాసిక్ రోడ్ స్టేషన్, పైన చెప్పినట్లుగా ఇవ్వబడ్డ సరకుబుకింగ్ ఆఫీసులో ఇచ్చే టికెట్లు వెడకకూడా యీ చిహ్నాలుంటాయి.

జాతరకువెళ్ళేవారు తిరుగుప్రయాణానికి నాసిక్ స్టేషన్‌లో టికెట్లు కొనుక్కోవలసినవారు మాత్రమే సాధ్యమైన మంచిరద్దీ స్టేషన్‌లోకి కొనుక్కోవలసినదిగా కోరబడుతున్నారు. కలరా నిరోధక టీకాలు యాత్రికులకు నాసిక్ స్టేషన్‌లో వేయుటకాని సదుపాయాలు ప్రయాణానికి పూర్వం, కలరాటీకాలు వేయబడినట్లు సర్టిఫికెట్లులేని యాత్రికులకు కూడ ఇవ్వబడును, నిలువుదోపిడి కలుగవచ్చు.

కాబట్టి యాత్రికులు ఇయులుదేరేముందే కలరాటీకాలు వేయించుకోవలసిందిగా కోరబడుతున్నారు. నాసిక్ రోడ్ స్టేషనుదేనపికడ ఇవ్వబడుతుంది కాకుండా ఉండేందుకు అవధంగా సర్టిఫికెట్లుకూడా కొంటారి.

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.

దక్షిణ రైల్వే

బ్రహ్మోత్సవమునకు తిరుపతిని దర్శించండి
19-9-55 నుండి 27-9-55 వరకు జరుగును.
గరుడోత్సవము- 23-9-55
రథోత్సవము- 26-9-55

సెంట్రల్ రైల్వే లోని బొంబాయి, షోలాపూరు, సికింద్రాబాదు డివిజన్‌ల లోని అన్ని స్టేషనుల నుండి రేణిగుంట, తిరుపతి తూర్పు స్టేషనులకు కన్‌సెషన్ రిటర్న్ టిక్కెట్లు 1 ½ ప్రయాణమునకు అగు ఖరీదునకే మూడవ తరగతి ప్రయాణీకులకు మాత్రమే ఈ దిగువ చూపబడిన విధముగా లభించును.

డివిజన్.	సెక్షన్
బొంబాయి:-	బొంబాయి- ఇగల్‌పురి [కూడ] కల్యాణ్- పూనా [కూడ] నేరల్- మథేరన్ హార్బరు బ్రాంచి, మాహిమ్‌కోర్టు, కర్‌జాత్- భోపాలి, ఖుర్లా- మాఖుర్దు బ్రాంచి.
షోలాపూరు:-	పూనా [మినహాయించి] రాయచూరు, ధోండ్- మన్మాడ్ [మినహాయించి] ధోండ్ బరామతి, ఖురుడ్‌వాడి- లాతూరు [మీటర్ గేజి] ఖురుడ్‌వాడి- మీరజ్ [మీటర్ గేజి]
సికింద్రాబాదు:-	బ్రాడ్‌గేజి సెక్షను, వాడి [మినహాయించి] బెజవాడ, డోర్నకల్- భద్రాచలమురోడ్డు డోర్నకల్- సింగరేణి కాలరీస్; జహీరాబాద్- ఖాజీపేట; వికారాబాద్- పర్లి- వైద్యనాథ్, మీటర్ గేజి సెక్షన్- మన్మాడ్ [మినహా] సికింద్రాబాదు, సికింద్రాబాదు-ద్రాణాచలము పర్భని- పర్లి- వైద్యనాథ్; పూర్ణా- హింగోలి; ముడ్ ఖేడ్- ఆదిలాబాద్ జానకంపేట- బోధన్.

ఈ కన్‌సెషను టిక్కెట్లు సదరన్ రైల్వే లోని అన్ని స్టేషనుల నుండి తిరుపతి ఈస్టు రైల్వేస్టేషనుకు 100 మైళ్ళు గాని, అంతకుపైగాగాని ఉన్నచో మూడవ తరగతి ప్రయాణీకులకు లభించును.

టిక్కెట్లుఇచ్చు గ